తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 309 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | శుక్రవారం 22.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

హైదరాబాద్‌లో విద్యుత్ ప్రమాదాలు
- భట్టివిక్రమార్కకు వీహెచ్ కీలక సూచన

- నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలన్న వీహెచ్
- నిజాం కాలం నాటి వైర్లు ఉన్నాయన్న వీహెచ్
- ఈ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగి ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుందన్న వీహెచ్

వివరాలు 2 లో..

తెలంగాణలో మందుబాబులకు షాక్
- జూన్ 2 తర్వాత బాదుడు..!

- తెలంగాణలో భారీగా పెరగనున్న మద్యం ధరలు
- జూన్ 2 తర్వాత అధికారిక ప్రకటన వెలువడే అవకాశం
- తయారీ వ్యయం పెరగడమే ధరల పెంపునకు ప్రధాన కారణం
- 10 నుంచి 15 శాతం మేర పెంపునకు మొగ్గు చూపుతున్న ప్రభుత్వం

వివరాలు 2 లో..

ఎంతకాలం ఈ మొద్దు నిద్ర..?
- రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ

- పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్
- 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన
- గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు
- రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య



విజేత, హైదరాబాద్, మే 21 : తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంత కాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 23న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, అన్నదాతల సమస్యలపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో కొండంత ధైర్యంతో బతికిన సాగు రంగాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది నెలల్లోనే కన్నీటి సేద్యంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వారాల తరబడి పడిగాపులు కాస్తూ, గుండెపగిలి కుప్పకూలుతున్నా ప్రభుత్వానికి కనీస సోయి లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి 70 సార్లు ఢిల్లీ చుట్టూ తిరగడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా రైతులపై పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు, వడదెబ్బకు తోడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం వల్ల దాదాపు 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడ చూసినా రోజుకు కనీసం....

2

అన్ని మదర్సాలలో 'వందేమాతరం' తప్పనిసరి
- బెంగాల్ ప్రభుత్వం ఉత్తర్వులు

- మరో సంచలన నిర్ణయం తీసుకున్న సువేందు ప్రభుత్వం
- ప్రభుత్వ సాయం పొందే అన్ని మదర్సాలలో వందేమాతరం ఆలపించాలంటూ ఉత్తర్వులు
- తక్షణమే అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు
- అన్ని విద్యా సంస్థల్లో ఒకే రకమైన ప్రార్థనా విధానాన్ని అమలు చేసే దిశగా బెంగాల్ ప్రభుత్వం

2

విజేత, హైదరాబాద్, మే 21 : తెలంగాణలోని కోట్లాది మంది కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో కనీస వేతనాల పెంపునకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.11 కోట్ల మంది కార్మికులకు ఆర్థికంగా లబ్ధి చేకూరనుంది.

మూడు జోన్లుగా విభజన

కార్మికుల కనీస వేతనాలను శాస్త్రీయంగా నిర్ణయించేందుకు వీలుగా మొత్తం రాష్ట్రాన్ని ప్రభుత్వం 3 జోన్లుగా వర్గీకరించింది. ఇందులో జోన్-1 కింద మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్-2 కింద మున్సిపాలిటీలు వస్తాయి. ఇక జోన్-3 కింద గ్రామీణ ప్రాంతాలను చేర్చారు. కార్మికులు నివసించే ప్రాంతాల ఆధారంగా ఈ వేతనాల పెంపు వర్తిస్తుంది.

కేటగిరీల వారీగా కొత్త జీతాలు

అన్‌స్కిల్డ్ (నైపుణ్యం లేనివారు): రూ.12,750 నుంచి రూ.16,000కు పెంపు.
సెమీ స్కిల్డ్ (పాక్షిక నైపుణ్యం): రూ.13,592 నుంచి రూ.17,000కు పెంపు.
స్కిల్డ్ (నైపుణ్యం ఉన్నవారు): రూ.13,772 నుంచి రూ.18,500కు పెంపు.
హై స్కిల్డ్ (అధిక నైపుణ్యం): రూ.14,607 నుంచి రూ.20,000కు పెంపు.

జూన్ 1 నుంచి అమలు

గత ప్రభుత్వ హయాంలో కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల కోట్లాది మంది కార్మికులు నష్టపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేబినెట్ సబ్ కమిటీ అన్ని వర్గాలతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే ఈ సిఫార్సులు చేసిందని చెప్పారు. ఈ పెంచిన కొత్త వేతనాలన్నీ జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.

- కేబినెట్ సబ్ కమిటీ నివేదికతో వేతనాల పెంపు
- నాలుగు కేటగిరీలుగా కార్మికుల విభజన
- వేతనాల లెక్కింపు కోసం మూడు జోన్ల ఏర్పాటు
- హైస్కిల్డ్ కార్మికులకు గరిష్ఠంగా రూ.20 వేలు
- జూన్ 1 నుంచి కొత్త జీతాల అమలు

భారత్‌లో టాప్-10 బిలియనీర్లు వీరే!

- మొదటి రెండు స్థానాల్లో అంబానీ, అదానీ
- దేశంలోనే సంపన్న మహిళగా సావిత్రి జిందాల్
- కుబేరులైన 'ఫిజిక్స్ వాలా' వ్యవస్థాపకులు
- 31 ఏళ్ల వయసులోనే బిలియనీర్‌గా అరవింద్ శ్రీనివాస్

2

కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం
- పోటెత్తిన భక్తులు

విజేత, జయశంకర్ భూపాలపల్లి, మే 21 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ అంత్యపుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కంచి మఠం పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి తొలి పుణ్యస్నానం ఆచరించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 5:43 గంటలకు ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు పవిత్ర స్నానం చేశారు. పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రమే కాళేశ్వరం. దేశంలో ప్రయాగ్‌రాజ్ తర్వాత ఇలాంటి త్రివేణి సంగమం ఉన్న రెండో ప్రదేశం ఇదే. ఇక్కడ స్నానం ఆచరిస్తే పాపాలు తొలగిపోయి, పునర్జన్మ నుంచి

విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ 12 రోజుల పుష్కరాలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 20 నుంచి 30 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, దేవాదాయ శాఖ అధికారులు కూడా

పెను సంచలనం..
ఐదు రోజుల్లోనే ఇన్ స్టాగ్రామ్ లో బీజేపీని, కాంగ్రెస్ ను వెనక్కి నెట్టిన కాక్రోచ్ పార్టీ

- ఖాళీగా ఉన్న యువతను ఉద్దేశించి 'బొద్దింక' వ్యాఖ్యలు చేసిన సీజేఐ
- సీజేఐ వ్యాఖ్యలతో ఆగ్రహానికి గురైన జెన్ జీ, నిరుద్యోగ యువత
- కాక్రోచ్ పార్టీని స్థాపించిన అభిజీత్ దిప్కే
- పార్టీకి మద్దతుగా నిలిచిన ప్రశాంత్ భూషణ్, మనీష్ సిసోడియా తదితరులు
- కాక్రోచ్ పార్టీ ఎక్స్ ఖాతా ఇండియాలో నిలిపివేత

2

ఎంతకాలం ఈ మొద్దు నిద్ర..?

- రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి..

ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని, అడ పాదడపా కొనే చోట కూడా క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే రూ. 50 డిపాజిట్ వసూలు చేసే దుస్థితి తేవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మూడు నెలల ముందే ప్రణాళికలు వేసి, కరోనా కష్టకాలంలోనూ రైతుల కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా భరోసా ఇచ్చారని కేటీఆర్ నీపేర్కొన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోతోందని, దీని వల్ల రైతులు కళ్లముందే ధాన్యం కొట్టుకు పోతుంటే నిస్సాహాయ స్థితిలో ఉన్నా రని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పంటలకు బోనస్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని, కనీసం మద్దతు ధరకు కొనుగోళ్లు కూడా చేయలేకపోతే 60 లక్షల మంది రైతులకు ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు, రాస్తా రోకో జరగని రహదారి లేదన్న కేటీఆర్... ఇవాళ బూతులు తిడుతున్న రైతులే రేపు కాంగ్రెస్ సర్కారుకు వాతలు పెడతారని అన్నారు. అన్నదాతల చేతిలోనే ఈ ప్రభుత్వ కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, లేనిపక్షంలో చరిత్రలో రేవంత్ రెడ్డి ఎప్పటికీ ఒక 'రైతు ద్రోహి'గానే మిగిలిపోతారని హెచ్చరికలు చేశారు.

తెలంగాణలో మందుబాబులకు షాక్..

- జూన్ 2 తర్వాత బాదుడు!

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 21 : తెలంగాణలో మద్యం ప్రియులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో త్వరలోనే అన్ని రకాల మద్యం, బీర్ల ధరలు పెరగనున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 తర్వాత ధరల పెంపుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత కొంతకాలంగా మద్యం తయారీ కంపెనీల నుంచి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వస్తోంది. ముడిసరుకుల ధరలు, ముఖ్యంగా సీసాల తయారీ ఖర్చు పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. పశ్చిమాసియా యుద్ధం, కమర్షియల్ గ్యాస్ ధరలు రెట్టింపు కావడం వంటి కారణాలతో సీసాల తయారీ వ్యయం 15 నుంచి 20 శాతం వరకు పెరిగిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ధరలను సవరించాలని కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మద్యం ధరల పెంపు, ఆదాయ వనరులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం గతంలోనే ఓ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, పొరుగు రాష్ట్రాల్లోని ధరలను విశ్లేషించిన ఈ కమిటీ రాష్ట్రంలో 25 నుంచి 30 శాతం వరకు ధరలు పెంచవచ్చని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఒకేసారి ఇంత భారీగా పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనతో ప్రభుత్వం సుమారు 10 నుంచి 15 శాతం మేరకే పెంపునకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ పెంపు నిర్ణయం అమలైతే సాధారణ, మీడియం బ్రాండ్లతో పాటు ప్రీమియం బ్రాండ్ల ధరలు కూడా పెరగనున్నాయి. పెరిగిన ధరల ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం లభించనుండగా, మద్యం ప్రియులపై మాత్రం భారం పడనుంది. ఆర్థిక, అబ్కారీ శాఖలు దీనికి సంబంధించిన కసరత్తును ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది.



అన్ని మదర్సాలలో 'వందేమాతరం' తప్పనిసరి

- బెంగాల్ ప్రభుత్వం ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి..

విజేత, వెస్ట్ బెంగాల్, మే 21 : పశ్చిమ బెంగాల్ లోని బీజేపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకొస్తూ... రాష్ట్రంలోని అన్ని మదర్సాలలో 'వందే మాతరం' గీతాన్ని ఆలపించడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర మదర్సా విద్యా డైరెక్టరేట్ విడుదల చేసిన ఈ కొత్త నిబంధనల ప్రకారం.. ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందే, అలాగే గుర్తింపు పొందిన అన్ని రకాల మదర్సాలు, ఎంఎస్‌కే, ఎస్ఎస్‌కే సంస్థలలో రోజువారీ తరగతులు ప్రారంభమయ్యే ముందు నిర్వహించే ప్రార్థనా సమావేశాల్లో ఈ జాతీయ గీతాన్ని తప్పనిసరిగా ఆలపించాల్సి ఉంటుంది. గతంలో అమలులో ఉన్న అన్ని పాత పద్ధతులను, ఉత్తర్వులను రద్దు చేస్తూ ఈ ఏకరీతి విధానాన్ని తక్షణమే అమలులోకి తీసుకువచ్చారు. రాష్ట్ర మైనారిటీ వ్యవహారాలు, మదర్సా విద్యాశాఖ మంత్రి ఖుదీరామ్ టుడు ఈ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థించారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో సంతాలి భాషలో బోధన జరుగుతోందని, అక్కడ కూడా "వందేమాతరం" గీతాన్ని విజయవంతంగా ఆలపిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. కాబట్టి మదర్సాలలో దీనిని అమలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని, ఇది కేవలం జాతీయవాదం, విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించేందుకు ఉద్దేశించిన అంశమని స్పష్టం చేశారు. ఇటీవలే మే 13న రాష్ట్ర విద్యాశాఖ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'వందేమాతరం' తప్పనిసరి చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ముఖ్యమంత్రి సువేందు అధికారి కూడా ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తన అధికారిక సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో దేశ వ్యాప్తంగా దీనిపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇప్పుడు పాఠశాలలతో పాటు మదర్సాలలోనూ ఈ నిబంధనను తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలలో ఒకే రకమైన ప్రార్థనా విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

భారత్‌లో టాప్-10 బిలియనీర్లు వీరే!

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ క్షీణించినప్పటికీ భారతీయ బిలియనీర్లు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితా-2026 ప్రకారం.. భారత్ నుంచి రికార్డు స్థాయిలో 229 మంది ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. వీరి మొత్తం ఆస్తి విలువ తొలిసారి లక్ష కోట్ల డాలర్ల మార్కును దాటడం విశేషం. ఈసారి రికార్డు స్థాయిలో 30 మంది కొత్తవారు ఈ జాబితాలోకి ఎంట్రీ ఇచ్చారు. భారత్‌లోనే కాకుండా ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా ముకేశ్ అంబానీ తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 99.7 బిలియన్ డాలర్ల సంపదతో ఆయన దేశంలోనే మొదటి స్థానంలో ఉండగా మౌలిక సదుపాయాల రంగ దిగ్గజం గౌతమ్ అదానీ 63.8 బిలియన్ డాలర్ల ఆస్తితో రెండో స్థానంలో నిలిచారు. దేశ వ్యాప్తంగా ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు ఈ రెండు గ్రూపులు కలిపి ఏకంగా 210 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించాయి. ఓపీ జిందాల్ గ్రూప్ అధినేత్రి సావిత్రి జిందాల్ 39.1 బిలియన్ డాలర్ల సంపదతో దేశంలోనే అత్యంత ధనవంతురాలైన మహిళగా నిలిచారు. ఓవరాల్‌గా ఆమెకు మూడో స్థానం దక్కింది. కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్ 14.4 బిలియన్ డాలర్ల ఆస్తితో పదో స్థానంలో నిలిచి ఈ టాప్ గ్రూపులోకి ప్రవేశించారు. భారతీయ ఎడ్‌టెక్ రంగంలో ఈసారి సరికొత్త సంచలనం నమోదైంది. ప్రముఖ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ 'ఫిజిక్స్ వాలా' కో-ఫౌండర్లు అలఖ్ పాండే, ప్రతీక్ బూబ్ ఈసారి బిలియనీర్ల జాబితాలో స్థానం సంపాదించారు. గత ఏడాది నవంబర్‌లో వచ్చిన తమ కంపెనీ ఐపీఓ సూపర్ హిట్ కావడంతో ఈ ఇద్దరు కుబేరుల క్లబ్‌లోకి అడుగుపెట్టారు. ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్న అత్యంత పిన్న వయస్కుడైన భారతీయుడిగా అరవింద్ శ్రీనివాస్ (31) రికార్డు సృష్టించారు. జెఫ్ బెజోస్ మద్దతుతో నడుస్తున్న 'పెర్‌ప్లెక్సిటీ' ఏఐ సెర్చ్ స్టార్టప్ కో-ఫౌండర్ అయిన ఈయన శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉంటున్నారు. కొన్నేళ్ల విరామం తర్వాత 'పేటీఎమ్' వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ మళ్లీ బిలియనీర్ల జాబితాలోకి పునరాగమనం చేశారు. మరోవైపు 'ఓలా క్యాబ్స్' ఫౌండర్ భవీష్ అగర్వాల్‌తో పాటు మరో ఏడుగురు ఈసారి బిలియనీర్ల హోదాను కోల్పోయారు.

హైదరాబాద్‌లో విద్యుత్ ప్రమాదాలు

- భట్టివిక్రమార్కకు వీహెచ్ కీలక సూచన

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 21 : హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కకు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని కోరారు. పలు ప్రాంతాల్లో నిజాం కాలంనాటి విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. పాత వైర్ల కారణంగా కొన్నిచోట్ల విద్యుదాఘాతం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ లేని వాళ్ళకు ఈ ప్రమాదాల వల్ల చాలా నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త వైర్లు వేయాలని వ్యాపారులు కోరుతున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రమాదా లు తగ్గి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో కొత్త వైర్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాడైన కరెంట్ వైర్ల కారణంగానే నగరంలో తరుచూ విద్యుదాఘాతాలు, అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

పెను సంచలనం

ఐదు రోజుల్లోనే ఇన్ స్టాగ్రామ్ లో బీజేపీని, కాంగ్రెస్ ను వెనక్కి నెట్టిన కాక్రోచ్ పార్టీ

విజేత, హైదరాబాద్, మే 21 : భారతదేశంలో ఒక రాజకీయ పార్టీని స్థాపించి, దాన్ని పెద్ద పార్టీగా చేసేందుకు దశాబ్దాల కాలం పడుతుంది. కేవలం కేవలం 5 రోజుల్లోనే దాదాపు కోటిన్నర మంది ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్లను సంపాదించి, ఏకంగా దేశాన్ని ఏలుతున్న అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ అధికారిక ఇన్స్టాగ్రామ్ అకౌంట్లను దాటేసిన ఒక వింత పొలిటికల్ మూవ్‌మెంట్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దాని పేరే 'కాక్రోచ్ జనతా పార్టీ' (Cockroach Janta Party – CJP). ఏంటి.. వినడానికి విడ్డూరంగా, ఒక జోక్‌లా ఉందా? కానీ ఇవాళ దేశవ్యాప్తంగా ఉన్న యువత, సెలబ్రిటీలు, సీనియర్ లాయర్లు కూడా ఈ పేజీ వైపు చూస్తున్నారు. అసలు ఈ 'కాక్రోచ్' కథ ఎక్కడ మొదలైంది? దీని వెనుక ఉన్న అసలు కారణాలు ఏంటి? క్లియర్ గా అనలైజ్ చేద్దాం.

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు – యువత ఆగ్రహం:

ఈ కథ మే 15న సుప్రీం కోర్టులో మొదలైంది. ఒక కేసు విచారణ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ సోషల్ మీడియాలో కొందరు యువకుల ప్రవర్తనను ఉద్దేశిస్తూ "సమాజంలో ఉద్యోగాలు లేక, వృత్తిలో మంచి స్థానం సంపాదించుకోలేక, కొంత మంది బొద్దింకల (cockroaches) లాంటి యువకులు తయారవుతున్నారు. వీరంతో సోషల్ మీడియా యాక్టివిస్టులుగా, ఆర్టీఐ యాక్టివిస్టులుగా మారి అందరిపై దాడి చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. సీజేఐ వ్యాఖ్యలను చాలామంది తప్పుబట్టారు. ఆ తర్వాత సీజేఐ తన వ్యాఖ్యలపై స్పందిస్తూ... "నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు, సందర్భోచితంగా తీసుకోలేదు" అని క్లారిఫికేషన్ ఇచ్చినప్పటికీ... అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దేశంలో రాజ్యాంగాన్ని, భావప్రకటన స్వేచ్ఛను కాపాడాల్సిన అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి... ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న యువతను 'బొద్దింకలు' అనడం దేశవ్యాప్తంగా ఉన్న జెన్ జీ, యువతకు కోపం తెప్పించింది. ఈ కోపంలో నుంచే మే 16న పుట్టుకొచ్చింది 'కాక్రోచ్ జనతా పార్టీ'. పుణేకి చెందిన 30 ఏళ్ల పొలిటికల్ కమ్యూనికేషన్ స్ట్రాటజిస్ట్ అభిజీత్ దిప్కే (ఈయన గతంలో 2020-2023 మధ్య ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా టీమ్‌లో కూడా పనిచేశారు) దీనికి ఫౌండర్. సీజేఐ అన్న మాటలనే ఒక ఆయుధంలా వాడుకుంటూ... "రండి. దేశంలో ఉన్న సోమరిపోతులు, నిరుద్యోగులు, ఆన్ లైన్లో ఉండే బొద్దింకలంతా ఈ పార్టీలో చేరండి" అంటూ ఒక కటకటాల వెనుక ఉన్న బొద్దింక లోగోతో @cockroachjantaparty అనే ఇన్స్టాగ్రామ్ పేజీని, ఒక వెబ్‌సైట్‌ను క్రియేట్ చేశారు. తమ వెబ్‌సైట్‌లో ఒక ఐదు పాయింట్ల హాస్యాస్పద మేనిఫెస్టోను కూడా పెట్టారు. ఉదాహరణకు... "ఏ చీఫ్ జస్టిస్ కూడా రిటైర్ అయ్యాక రాజ్యసభ సీటు తీసుకోకూడదు" అని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక మీమ్ పేజీలా మొదలైనా, దేశంలోని యువతలో ఉన్న నిరుద్యోగ బాధను, ఫ్రస్ట్రేషన్‌ను సరిగ్గా టచ్ చేసింది. దాంతో దీని ఫాలోయింగ్ రాకెట్ లా దూసుకెళ్లింది. కేవలం 5 రోజుల్లోనే 1.47 కోట్ల మంది ఫాలోయర్లను సాధించింది. ప్రస్తుతం ఇన్స్టాగ్రామ్ లో బీజేపీకి 88 లక్షల మంది, కాంగ్రెస్ కు 1.33 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. దీని వెబ్‌సైట్‌లో ఇప్పటికే దాదాపు 3.5 లక్షల మందికి పైగా యువత రిజిస్టర్ చేసుకున్నారు. కేవలం ఆన్‌లైన్ ట్రెండ్ మాత్రమే కాదు, దీనికి సీనియర్ లాయర్ ప్రశాంత్ భూషణ్, తృణమూల్ కాంగ్రెస్ నేతలు మహువా మోయిత్రా, కీర్తి ఆజాద్, అలాగే ఆప్ నేత మనీష్ సిసోడియా లాంటి వారు కూడా మద్దతు ప్రకటించారు. ప్రశాంత్ భూషణ్ అయితే ఈ వేదిక ద్వారా నీట్ పేపర్ లీకేజీ ఇష్యూని, ఉద్యోగ హక్కు చట్టం డిమాండ్లను గట్టిగా లేవనెత్తాలని సూచించారు. అయితే ఇక్కడే ఒక పెద్ద ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈరోజు ఈ కాక్రోచ్ జనతా పార్టీ ఇన్ స్టా అకౌంట్ విపరీతంగా దూసుకుపోతున్న తరుణంలో, దీని ఎక్స్ అకౌంట్‌ను భారతదేశంలో నిలిపివేశారు. లీగల్ డిమాండ్స్ కారణంగా అకౌంట్ బ్లాక్ అయినట్లు ఫౌండర్ అభిజీత్ దిప్కే స్వయంగా ప్రకటించారు. మరోవైపు, ఈ పార్టీ కేవలం ఒక ఐదు రోజుల ముచ్చటగా మిగిలిపోతుందా లేక రాబోయే రోజుల్లో యువత గొంతుకగా మారుతుందా అనేది వేచి చూడాలి.

నేను ఢిల్లీకి రాగానే జైలుకు పంపుతారేమో అనిపిస్తోంది

- కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు

మన దేశంలో సునామీ సృష్టిస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను అమెరికా నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో అడుగుపెట్టగానే, పోలీసులు నన్ను నేరుగా తిహార్ జైలుకు తీసుకెళతారనిపిస్తోంది" అని బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న ఆయన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. లీగల్ డిమాండ్ల కారణంగా ఈ పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాను భారతదేశంలో నిలిపివేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. దీనిపై అభిజీత్ స్పందిస్తూ.. "ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారని నేనేమీ సంతోషంగా లేను. ఫాలోవర్లు పెరిగినంత మాత్రాన యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, పేపర్ లీకేజీలు వంటి సమస్యలు మారిపోవు కదా" అని విశ్లేషించారు. ఏది ఏమైనా కోట్ల ఫండింగ్ లేకుండా కేవలం మీమ్స్‌తో ఈ పార్టీ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను షేక్ చేస్తోంది.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

మండుతున్న ఎండల దృష్టా ఎమ్మెల్యే కీలక సూచనలు

- ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించి, అప్రమత్తంగా ఉండాలి
- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి

విజేత, ఇబ్రహీంపట్నం : రాష్ట్రవ్యాప్తంగా భానుడు భగభగలాడుతున్నాడు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఒక ప్రకటన ద్వారా పలు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసరమైతేనే బయటకు రావాలని, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, కాబట్టి అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రాకూడదన్నారు. అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, దాహం వేయకపోయినా సరే తరచూ మంచినీరు తాగాలని తెలిపారు. శరీరానికి చలవ నిచ్చే మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం వంటి ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పెద్దలు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఎండ దెబ్బకు త్వరగా గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి వారిని ఎండలో తిరగనివ్వకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంచాలని తెలిపారు. అలాగే అనివార్య కారణాల వల్ల బయటకు వెళ్లాల్సి వస్తే.. ఎండ తగలకుండా గొడుగు లేదా టోపీ ఉపయోగించాలి. అలాగే తేలికపాటి, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని అన్నారు. అదేవిధంగా అస్వస్థత గురైన లేదా నీరసం, తలతిరగడం, వాంతులు లేదా వడదెబ్బ తగిలినట్లు అనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని వైద్యులను లేదా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం కాబట్టి ఎండల తీవ్రత తగ్గే వరకు నియోజకవర్గ ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సురక్షితంగా ఉండాలని సూచించారు.

మన సంస్కృతి, నదీ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం

- సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

విజేత, ఇబ్రహీంపట్నం : "మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, నదీ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం. పవిత్రమైన నదీ పుష్కరాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయి'' అని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన సరస్వతీ నది అంత్య పుష్కరాల ప్రారంభోత్సవ వేడుకలకు ఆయన మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖతో కలిసి హాజరయ్యారు. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి ప్రత్యేక పూజలు చేసి ఈ పవిత్ర పుష్కరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సరస్వతి దేవి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా విలసిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. మన సాంప్రదాయంలో సరస్వతీ నదికి అత్యంత స్థానం ఉందని తెలిపారు. జ్ఞానానికి, విద్యకు అధిదేవత అయిన సరస్వతీ అమ్మవారి అంత్య పుష్కరాల ప్రారంభ దినాన నదిని దర్శించుకోవడం, పూజలు నిర్వహించడం ఎంతో పుణ్యఫలమని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ పవిత్ర రోజులలో నదీ స్నానం ఆచరించడం వల్ల మానసిక ప్రశాంతత, పుణ్యగతులు సిద్ధిస్తాయని ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాలలో చదువుల తల్లి జ్ఞానజ్యోతులు నింపాలి. రైతాంగం చల్లగా ఉండాలి. ప్రతి ఇల్లూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. ప్రజలందరూ బాగుండాలనేదే నా నిరంతర తపన అని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పుష్కరాల ప్రారంభాన్ని పురస్కరించుకుని నదీ తీరాన ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ నదికి అర్ఘ్యప్రదానం చేసి, హారతి ఇచ్చారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

సిరిగిరిపురం బీటీ రోడ్ పనులు ప్రారంభించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విజేత, మహేశ్వరం : మహేశ్వరం నుండి సిరిగిరిపురం గ్రామం వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు సిఆర్ఆర్ నుండి మంజూరైన 60 లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి,మాట్లాడుతూ.. సిరిగిరిపురం గ్రామంలో చాలా రోజులుగా ఈ రోడ్డు కావాలని కోరిగ్గా ఉండిందని, కాంట్రాక్టర్ చాలా రోడ్లు కాంట్రాక్టు తీసుకోవడం వల్ల ఒక్కొక్క రోడ్డు వేస్తూ ఈ రోడ్ కి వచ్చే సరికి ఎన్నికల కోడ్ రావడంతో పనులు డిలే అయ్యిందన్నారు, గత రెండు సంవత్సరాలుగా ఎంతో ప్రయత్నం చేస్తూ అధికారులను సమన్వయం చేస్తూ వస్తే ఇప్పుడు సాధ్యమైందని, 2 సంవత్సరాలుగా ఏది అడిగిన చివరికి రోడ్ల రిపేర్లు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం హ్యాం లో పెట్టమని అంటున్నారని, అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పనులు వివిధ కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ఒకే కాంట్రాక్టర్ కు ఇస్తే పనులు ఎప్పుడు పూర్తిచేస్తారని, ప్రతిదాంట్లో రాజకీయ కోణంలో ఆలోచించకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు, శ్రీశైలం హైవే చంద్రన్ గుట్ట నుండి తుక్కుగుడా వరకు 84 కోట్లు మంజూరయ్యవని, తుక్కుగుడా నుండి ఇంకా ముందుకు ఇప్పుడున్న రోడ్ కు రెండింతల రోడ్ వైనడింగ్ చేయాలన్నారు, ఫ్యచర్ సిటీ రోడ్ అడ్డం పెట్టుకుని శ్రీశైలం రోడ్డును అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారు, ఫ్యచర్ సిటీ కి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఎంత అవసరమో శ్రీశైలం హైవే మాకు అంత అవసరమన్నారు..ఈ కార్యక్రమంలోసిరిగిరిపురం సర్పంచ్ కృష్ణవేణి శ్రీను, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, ఐ నర్సింహ గౌడ్, వెంకటేష్ యాదవ్, వెంకట్ రాజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, ఉప సర్పంచ్ తడకల నాగరాణి మహేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ నర్సింహ, వార్డు సభ్యులు ఆవ జంగమ్మ బీరప్ప, బండ స్వప్న నర్సింహా,కౌలోజి సత్యనారాయణ, గండికోట ఈదయ్య, గండికోట బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వివోఏ లు ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

విజేత, మహేశ్వరం : ఐ కె పి వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మహేశ్వరం మండలం కేంద్రంలో వివోఏలు చేస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన మద్దతు తెలియజేయ డం జరిగింది వివోఏ ల సమస్యలు కనీస వేతనం 26000 వేల రూపాయలకు పెంచాలని షర్ము ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని అర్హులైన వివోఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని వివోఏ లకు సాధారణ, ఆరోగ్య భీమా సౌకర్యం 20 లక్షల రూపాయలకు వర్తింపజేయాలని మరియు 58 జీవోను రద్దు చేయాలని వారు, కోరుతున్నటువంటి న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరారు, ఇట్టి కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ . పిఏసి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ పట్టణ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్. మీద్దింటి సురేష్ . తేల్దిరి శ్రీశైలం యాదవ్. జెల్లా రాఘవేందర్ యాదవ్. గాజుల రాజు. తదితరులు పాల్గొనరు

చైన్ స్నాచింగ్ నిందితుడిని అదుపులోకి తీసుకున్న మంచాల పోలీసులు

- దొంగిలించిన బంగారు పూసల తాడును స్వాధీనం

విజేత, ఇబ్రహీంపట్నం : మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని, దొంగిలించిన బంగారు పూసల తాడును స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే, నిందితుడు బాణాల హరిచంద్ర ప్రసాద్, 19 సంవత్సరాలు, చీమలగడ్డ, చందుపట్ల గ్రామం, నకిరేకల్ మండలం, నల్గొండ జిల్లా, తాను ఆర్థిక అవసరాలు, మద్యం అలవాటు కారణంగా ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధ మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. తేదీ 04 మే 2026 న చీదేడ్ గ్రామ శివారులో ఒక మహిళ మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడును లాక్కొని పరారైనట్లు విచారణలో వెల్లడించాడు. అనంతరం తేదీ 11 మే 2026 న తన బంధువు గౌరారపు రాముతో కలిసి యర్రగడ్డల గూడెం గ్రామంలో మరో వృద్ధ మహిళ మెడలోని పూసల తాడును లాక్కొని పారిపోయినట్లు తెలిపాడు. తేదీ 21 మే 2026 న అగపల్లి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీలలో నిందితుడు అనుమానాస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకొని విచారించగా, తాను చేసిన నేరాలను ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి సుమారు 30 గ్రాముల బరువున్న బంగారు పూసల తాడు, పూసలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు మంచాల ఎస్.హెచ్.ఓ మధు తెలిపారు.

ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం

- ప్రాణాలను కాపాడుకుందాం

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ సిహెచ్.జితేందర్ రెడ్డి

విజేత, ఇబ్రహీంపట్నం : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదని, వాహనాల పరిస్థితిని పరిశీలించుకోవాలని వేసవి కాలంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ సిహెచ్.జితేందర్ రెడ్డి "ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం – ప్రాణాలను కాపాడుకుందాం'' అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు, ఆటో డ్రైవర్లు, బైక్ రైడర్లు, సాధారణ ప్రయాణికులు పాల్గొన్నారు.

ఎంపీడీవో శారదమ్మను సన్మానించిన కల్వకుల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

విజేత మహేశ్వరం : మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్, శారదమ్మ, బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఈ సందర్భంగా కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి, మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, మండల పరిషత్ తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాల అమలు, తాగునీరు, రహదారులు, వంటి, మౌలిక సదుపాయాలు మెరుగుదలకు ప్రత్యేక దృష్టించాలని కోరారు,

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

హర్షగూడ గ్రామంలో నీటి కష్టాలను పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

- సింగిల్ ఫేస్ మోటార్లు తీసుకెళ్లి నెల రోజులు అవుతున్నా పత్తలేని జిహెచ్ఎంసి అధికారులు
- హర్షగూడ గ్రామ ప్రజలు నీటి ఇబ్బంది పడుతున్న కనికరం లేని జిహెచ్ఎంసి అధికారులు
- హర్షగూడ గ్రామంలో వెంటనే సింగల్ ఫేస్ మోటార్లు బిగించి వాటర్ సమస్య లేకుండా చేయాలి
- గ్రామంలో వాటర్ సమస్య లేకుండా చేయాలిహర్షగూడ బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్

విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మంఖల్ జిహెచ్ఎంసి పరిధి హర్షగూడ గ్రామంలో వేస వికాలంలో మండుటెండలో నీటికి ఇబ్బంది పడుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించు కోవడంలేదని హర్షగూడ బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలరోజుల కిందట ప్రభుత్వం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ బోర్లు రిపేరు చేయిస్తామని తీసుకెళ్లిన జిహెచ్ఎంసి అధికా రులు నెల రోజులు దాటుతున్న ఇప్పటివరకు బోర్లు రిపేర్ చేయించి తీసుకొచ్చి ఫిటింగ్ చేయలేదని వాటర్ లేక ఎండాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న జిహెచ్ఎంసి అధికారు లకు కనికరం లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నెలరోజుల నుండి వాటర్ లేకుండా ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు కనీసం జిహెచ్ఎంసి అధికా రులు అర్థం చేసుకోకపోవడం బాధాకరంగా ఉందని ఆయన అన్నారు. అధికారుల నిర్లక్ష్యా నికి నిదర్శనంగా ఉందని కనీసం వాటర్ సమస్య కూడా జిహెచ్ఎంసి అధికారులు పట్టిం చుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జిహెచ్ఎంసి అధికారులు కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రవి నాయక్ హెచ్చరించారు. అధికా రులు నిద్రపోతున్నారా లేక ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రో వ్యక్తం చేస్తూ నెలరోజుల నుండి అధికారులు వాటర్ సమస్యను పరిష్కారం చేయకపోతే అనేక సమ స్యలను ఎలా పరిష్కారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి మారిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కరించ డంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పట్టించుకునే నాధుడే లేకున్నా పోయాడని మున్సిపల్ ఉన్నప్పుడు కనీసం కౌన్సిలర్ ని అక్కడ ఉన్న అధికారులను అడిగి పనిచేయుచు కునే పరిస్థితి ఉండేది ఇప్పుడు అక్కడ అధికా రులు లేరు ఎవరిని అడగాలో తెలియదు శంషాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అడిగే పరిస్థితుల ప్రజలు అడగలేని పరిస్థితి ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని రవి నాయక్ కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

కర్రెగుట్ట రహదారి పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేషన్

- త్వరితగతిన రహదారిని పూర్తిచేసి నాణ్యత పాటించాలని ఆదేశం

విజేత, వెంకటాపురం, నూగురు : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని కర్రగుట్ట ప్రాంతాన్ని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేషన్ గురువారం పోలీస్ అధి కారులతో కలిసి సంద ర్శించారు ఈ సందర్భంగా మురుమూరు నుంచి పామునూరు జాల్ల డోలి మీదుగా తడపాల వరకు నిర్మాణంలో ఉన్న రహదారి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదేశించారు పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటిం చాలని సూచించారు రహదారి నిర్మాణ పనుల నిమిత్తం రాత్రింబవళ్లు బందోబస్తు నిర్వ హిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించార. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏ ఎస్పీ మనన్ బట్ ఐపీఎస్ ములుగు డిఎస్పి రవీందర్.ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్ వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ ఎస్ఐ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు

గణపురంలో రాజీవ్ గాంధీకి ఘన నివాళి

విజేత, గణపురం : గణపురం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఆధునిక దేశ నిర్మాణా నికి కృషిచేసి యువతకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలిచి దేశంలోనే నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ విద్య కు రాజీవ్ గాంధీ ఎంతో ప్రోత్సాహాన్ని అందించారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు రేపాక రాజేందర్,డిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ అప్పల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్,, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దూడపాక దుర్గయ్య,వార్డు మెంబర్లుతిక్క సంపత్, కోడెపాక అనిల్,మండల యూత్ నాయకులు కీర్తి రాజు దోమల సంపత్. ఎం.డి సమీర్,ఎస్కే సైదు,కీర్తి కోటేష్,నక్క సంపత్,ముత్యాల సురేష్,అంకం రోషన్,ఏగోళం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నూతన ఎంపీడీవో శారదమను సన్మానించిన కోళ్ల పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్

విజేత, మహేశ్వరం : మహేశ్వరం మండల్ నూతన ఎంపీడీవో గా పదోన్నతి పొందినటువంటి శారదమ్మ, ని కోళ్ళపడకల్ గ్రామ సర్పంచ్ గా మొట్ట మొదటిసారి మన గ్రామం తరపున కలవడం చాలా సంతోషంగా భావిస్తు న్నాను, అలాగే మన కోళ్లపడకల్ గ్రామానికి రావలసినటువంటి నిధులను సకలములో అందిస్తూ, కోళ్ల పడకల్ గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకు పోయే విధంగా కోళ్లపడకల్ సర్పంచ్,కి, ఉప సర్పంచ్,కి పాల కవర్గ సభ్యులకు సహకరించవల సిందిగా ఎంపీడీవో మేడం,ని కోరడం జరిగింది,అలాగే వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మన గ్రామానికి కావలసినటువంటి నిధులను సమకూర్చామని హామీ ఇచ్చినందుకు మన కోళ్ల పడకల్ గ్రామం తరపున వారికి స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ,హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు

మహేశ్వరంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి

విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఆధ్వర్యంలో దివంగత మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ, 35 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్ర మంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహానేత రాజీవ్ గాంధీ,ని వారి ఆశయాల కొరకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావిద్, ఉప్పుగడ్డ సర్పంచ్ రాజు నాయక్, గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, పాండు నాయక్, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ ,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములగాని అంజయ్య ముదిరాజ్, మహమ్మద్ ముస్తాక్ ఖాద్రీ, మమ్మద్ హుస్మాన్, మొహమ్మద్ జిబ్రాన్, కటికల మైసయ్య ముదిరాజ్, దుంపల ప్రకాష్, ఏపూరి నరసింహ, ముచ్చింతల శ్రీనివాస్, భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, రవి నాయక్, పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీశైలం,తదిత రులు పాల్గొన్నారు

త్వరలో సహకార సంఘాల చైర్మన్లు ఎంపిక

- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

విజేత, మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు, మహేశ్వరం, నాదర్గుల్, భాగ్యన గర్ ప్రాథమిక సహకార సంఘాల చైర్మెన్ మరియు 12 మంది డైరెక్టర్ల నియామక ప్రక్రియను త్వరలోనే చేపడతామని మహేశ్వ రం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ న్నగారి లక్ష్మారెడ్డి,తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసే అర్హులైన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా నియామకాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన వారు తమ సహకార సంఘం బ్యాంకు మెంబర్షిప్ కార్డు ప్రతితో పాటు పూర్తి వ్యక్తిగత వివరాలను తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేయాలని కోరారు మహేశ్వరం నియోజకవ ర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయానికి తమ దరఖాస్తులు సమర్పించాలని కేఎల్ఆర్, పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పిం చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు,

రామకృష్ణాపురం డివిజన్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

విజేత, మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు, మహేశ్వరం, నాదర్గుల్, భాగ్యనగర్ ప్రాథమిక సహకార సంఘాల చైర్మెన్ మరియు 12 మంది డైరెక్టర్ల నియామక ప్రక్రియను త్వరలోనే చేపడతామని మహేశ్వ రం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ న్నగారి లక్ష్మారెడ్డి,తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాల అభివృద్ధికి కట్టుబడి పనిచేసే అర్హులైన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పారదర్శకంగా, నిష్పక్షపా తంగా నియామకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన వారు తమ సహకార సంఘం బ్యాంకు మెంబర్షిప్ కార్డు ప్రతితో పాటు పూర్తి వ్యక్తిగత వివరాలను తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేయాలని కోరారు మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయానికి తమ దరఖాస్తులు సమర్పించాలని కేఎల్ఆర్, పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు,

విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల ఫోరం మహిళ విభాగం నియమాకం

విజేత, కరీంనగర్ : కరీంనగర్ తెలంగాణ చౌక్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు బిందు ఆధ్వర్యంలో మహిళ విభాగానికి చెందిన వివిధ మహిళ ఉద్యమకారులకు. వివిధ హోదాలో నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ ఉమ్మడి జిల్లా కరీంనగర్ తెలంగాణ ఆనంద్ విచ్చేసి నియామక పత్రాన్ని ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు బిందు సమక్షంలో నియామక పత్రాలు అందజేసిన తెలంగాణ ఆనంద్ చైర్మన్ ఈ నియమాక పత్రాలు అందుకున్న వారిలో ఉప్పరి శారదా –ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడూరి లావణ్య ఉమ్మడి జిల్లా కార్యదర్శి మెరుగు లక్ష్మి ఉమ్మడి జిల్లా మహిళా సలహా దారులు తుమ్మల పెల్లి రేణుక ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు రావియాదవ్ ఉమ్మడి జిల్లా మానకొండూరు అధ్యక్షులుఘర్షకుర్తి శంకర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ప్రణిత ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోషల్ మీడియా ఇన్చార్జిగా నియామకం చేసినట్లు ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలుబిందు ఒక ప్రకటనలో తెలిపారుఈ నియామక పత్రాలు మాకు సహకరించిన రాష్ట్ర చైర్మన్ సీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లాల చైర్మన్ తెలంగాణ ఆనంద్ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ గారికి ఉత్తర తెలంగాణ అధ్యక్షురాలు ఐల ప్రసన్న ఉపాధ్యక్షుడు రామారావు రాష్ట్ర సలహాదారులు రాచకొండ సత్యనారాయణ రావు బొల్లం లింగమూర్తి వడ్నాల రాజు సత్తినేని శ్రీనివాస్ సోషల్ మీడియా గంగిపల్లి సతీష్ మాకు సహకరించిన బీసీ కుల సంఘాలకు మరియు వివిధ జిల్లాలో ఉన్న నాయకులు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం తెలంగాణ చౌక్ లో జరిగింది

13వ వార్డులో ముమ్మరంగా పెన్షన్ ఈ-కేవైసీ

- **కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు**
- **కౌన్సిలర్ చొరవతో పెన్షనర్లకు ఊరట**

విజేత, చొప్పదండి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ లబ్ధిదారుల ముఖచిత్ర ధ్రువీకరణ (ఈ–కేవైసీ) ప్రక్రియ చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ముమ్మరంగా కొనసాగుతోంది. 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డు పరిధిలోనే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా ప్రతిభ స్కూల్, మరిమడ్ల వాడ ప్రాంతాలలో ఈ–కేవైసీ ప్రత్యేక కేంద్రాలను నిర్వహించారు.ఈ కేంద్రాలకు వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ముఖచిత్ర ధ్రువీకరణను పూర్తి చేసుకున్నారు.సాంకేతిక ఇబ్బందులు రాకుండా వార్డు సిబ్బంది లబ్ధిదారులకు తగిన సహాయం అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 16 నుండి జూన్ 15 వరకు ఈ–కేవైసీని తప్పనిసరి చేసిందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు వేరే ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే వార్డులోని ప్రతిభ స్కూల్, మరిమడ్ల వాడలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని అన్నారు. జూన్ 15లోపు వార్డులోని పెన్షన్ లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువు లోపు తమ ఈ–కేవైసీని నూటికి నూరు శాతం పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కొమురయ్య,ఇమ్రాన్, సహాయక సిబ్బంది, స్థానిక కాలనీ పెద్దలు, మహిళలు, పెన్షన్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేసవి ఎండల తీవ్రత - చొప్పదండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **మధ్యాహ్నం12 నుండి 4 గంటల వరకు బయటకు రావద్దు**
- **మున్సిపల్ కమీషనర్ నాగరాజు**

విజేత, చొప్పదండి : వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా చొప్పదండి పట్టణ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.చొప్పదండి పట్టణంలో వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు.మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అత్యవసరమైతే తప్ప పట్టణ ప్రజలు బయటకు రావద్దని కమిషనర్ సూచించారు. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే వడగాల్పుల నుండి తప్పించుకోవడానికి పలు జాగ్రత్తలు తెలిపారు.

పాటించవలసిన జాగ్రత్తలు:

1. వడగాల్పులు ఎక్కువగా ఉండే మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లరాదు. తలకు టవల్, రుమాలు లేదా టోపీ ధరించాలి.
2. ఉదయం, సాయంత్రం వేళల్లోనే బయటకు వెళ్లాలి.
3. డీహైడ్రేషన్ నివారించడానికి ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలి.
4. తెలుపు,లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి.
5. చల్లని ప్రదేశాలలో ఉండాలి.
6. రేకుల షెడ్లు ఉన్న ఇళ్ల యజమానులు వేడి తగ్గించడానికి రేకుల క్రింద గడ్డి, థర్మాకోల్ షీట్లు వేయాలి.
7. భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు ఎండలో పని చేయరాదు.

మున్సిపల్ కార్యాలయం లో 5 రూపాయలకే 20 లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్

- కాయిన్ బాక్స్‌లో 5 రూపాయలు వేసి నీరు పొందుతున్న ప్రజలు

విజేత, చొప్పదండి: చొప్పదండి పట్టణ ప్రజలకు శుద్ధిచేసిన తాగునీటిని అతి తక్కువ ధరకు అందించేందుకు మున్సిపల్ కార్యాలయం లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్‌కు ఊరిలోని మంచినీటి బావి నుండి నీటిని తీసుకొని శుద్ధి చేసి ప్యూరిఫైడ్ వాటర్‌ను అందిస్తున్నారు.20 లీటర్ల క్యాన్‌కు కేవలం 5 రూపాయలు మాత్రమే చెల్లించి ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోచ్చునని తెలిపారు. ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన కాయిన్ బాక్స్‌లో 5 రూపాయల కాయిన్ వేస్తే ఆటోమేటిక్‌గా 20 లీటర్ల శుద్ధిచేసిన తాగునీరు లభిస్తుంది. ఎవరి సహాయం లేకుండా 24 గంటలు ఈ సేవ లు అందుబాటులో ఉంటాయి. తక్కువ ధరకే స్వచ్ఛమైన తాగు నీరు అందుబాటులోకి రావడం తో స్థానిక మహిళలు, వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు నేరుగా పర్యవేక్షిస్తూ ప్రజలకు నీటిని అందజేస్తున్నారు.పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని, పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

బండి భగీరద్ ను పోలీసులే అరెస్ట్ చేశారు - సిఎం రేవంత్ రెడ్డి

విజేత, కరీంనగర్ : కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమారుడు బండి భగీరద్ అరెస్ట్ పై సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు భగీరద్ ను పోలీసులే అరెస్ట్ చేసారని తమ పోలీసులు చెప్పిందే తాము చెబుతున్నామని అప్పగిస్తే ఇంట్లోనో పోలీ స్ స్టేషన్ లోనో అప్పగిస్తారని రోడ్డు మధ్యలో కష్టడి లోకి తీసుకుంటే లొంగుబాటు అంటారా అని అయన ప్రశ్నించారు. కేటిఆర్ జడ్జిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐఓగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి పోలీసులకు చట్టాలు ఉన్నాయని ఫిర్యాదు రాగానే కేసు పెట్టమని సి ఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

49 డివిజన్ పెన్షన్లు నేటి నుంచి ప్రారంభం.. ఆధార్ తప్పనిసరి

విజేత, కరీంనగర్ : కరీంనగర్లోని 49వ డివిజన్ ప్రజలకు సంబంధించిన పెన్షన్లు ప్రారంభమయ్యాయి తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో సంబంధిత అధికారులను ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సనాతన ధర్మ సేవ సమితి లో సంప్రదించాలి ఈ కార్యక్రమం లో దాదాపు 100మంది పాల్గొన్నారు డివిజన్ కార్పొరేటర్ ఎం లక్ష్మీ ప్రకాష్ ఎం శిరీష వార్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు చేయూత అప్డేట్ లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

విజేత, కరీంనగర్ ప్రతినిధి :
క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు... సిరి సిల్ల పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి విలేజ్ టు విలేజ్ క్రికెట్ పోటీల బహుమతుల ప్రధాన ఉత్సవంలో పాల్గొని క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతుల ప్రధానం చేశారు..వారు మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు ఆడడం పట్ల వ్యక్తుల మధ్య స్నేహభావంతోందని తెలిపారు..

మానకొండూరు పొలాల్లో చెలరేగిన మంటలు

విజేత, కరీంనగర్ ప్రతినిధి : మానకొండూరు మండల పరిధిలోని పొలాల్లో ఎండ తీవ్రత గాలుల కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది సిబ్బంది స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు పంటకు పంట వ్యర్థాలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం ప్రాణ నష్టం జరగలేదు. వేసవికాలంలో పొలాల్లో మంటలు చెలరేగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

సత్తుపల్లిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

- నివాళులు అర్పించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్యే డా. రాగమయి దయానంద్, టిజిఐడిసి చైర్మన్ ముప్పా

విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణం లోని మెయిన్ రోడ్ నందు గల భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సాంకేతికత అవసరాన్ని గుర్తించి యువతను ప్రోత్సహించిన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని దురదృష్టవశాత్తు తీవ్రవాదులు జరిపిన దాడిలో ఆయన అమరుడయ్యారని,దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు.ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తా రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ ముప్పా విజయ్ బాబు, మున్సిపల్ చైర్మన్ యండి రెహానా బేగం, ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ కౌన్సిలర్లు,అధికారులు మరియు సత్తుపల్లి నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాలు, తరుగు, బి-కేటగిరి పేరుతో సాగుతున్న దోపిడీ

- మండల తహసిల్దార్ కి వినతి ప్రతం అందజేత

విజేత ఇల్లందకుంట : మండలంలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 'తాలు' 'తరుగు',బి–కేటగిరి' పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని, వర్ష సూచన ఉన్నందున కొనుగోళ్లను సత్వరమే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి వినతి ప్రతం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం, వడ్లు తీసుకువచ్చి రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, ప్రణాళికా లోపం కారణంగా కొనుగోళ్లు సకాలంలో పూర్తి కాకపోవడంతో విసిగి పోయిన రైతాంగం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాణ్యమైన ధాన్యాన్ని సైతం కావాలనే 'బి–కేటగిరి' కింద జమ కడుతున్నారు అని అన్నారు. అధికారులు ప్రేక్షక పాత్ర వహించకుండా నాణ్యమైన ధాన్యానికి పూర్తి మద్దతు ధర దక్కేలా చూడాలి అని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో వేసిన కాంటా (తూకం) చిట్టి ప్రకారం మాత్రమే రైతులకు పూర్తి పేమెంట్ చెల్లించాలి. రైస్ మిల్లర్లు ' తాలు ' 'తరుగు' పేరుతో అదనంగా కిలోలు తగ్గించుకునే దోపిడీని తక్షణమే నివారించాలి. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు.ప్రస్తుతం ఏ కొనుగోలు కేంద్రంలోనూ సరిపడా టార్పాలిన్లు లేవు. వర్ష సూచన ఉన్నందున తడిసి ధాన్యం రంగు మారకుండా రైతులకు తక్షణమే తార్పాలిన్లను అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తక్షణమే అదనపు లారీలను ఏర్పాటు చేసి, రాబోయే రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలి అని అన్నారు.రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. లేనిచో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి శశి కుమార్, భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు , పండుగ లక్ష్మణ్, దూది సుదీర్ మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కార్యదర్శిలు లంకోజు చంద్రం కోశాధికారి పిల్లి గోపాల్ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం నాయకులు మారవేణి రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

- భారత ఐటీ విప్లవ సారథికి అశ్రునివాళి
- రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణలో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ నాయకులు అంజి

విజేత, ములకలపల్లి : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను ములకలపల్లి మండల కేంద్రంలోని రాజుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన .భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి అయిన మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు చేసిన ప్రాణత్యాగాలను దేశం ఎన్నటికీ మరువదు. 1991 మే 21న తమిళ నాడులోని శ్రీపెరుంబుదూర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఆయన మరణించడం దేశానికి తీరని లోటు. కేవలం 40 ఏళ్లకే ప్రధాని అయి.. దేశంలో టెలికమ్యూనికేషన్, సాంకేతిక విద్య, కంప్యూటర్ యుగానికి రాజీవ్ గాంధీ పునాది వేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళలకు 33% రిజర్వేషన్ల ఆలోచన, మరియు యువత కోసం ఓటు హక్కు వయస్సును 18 ఏళ్లకు తగ్గించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. రాజీవ్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, సర్పంచ్ కొర్సా చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, మరియు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు

సత్తుపల్లిలో ఘనంగా ప్రజా దర్బార్

- ప్రజల సమస్యలను స్వయంగా స్వీకరించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి

విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో ఉన్న ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ముప్పా విజయ్ బాబు, ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు.సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరి దరఖాస్తును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి స్వయంగా పరిశీలించి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమర్పించిన వినతులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తోందని, పేద ప్రజల కష్టాలను తీర్చే ప్రజా ప్రభుత్వంగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాగమయి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, వరి కొనుగోలు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ సేవల విస్తరణ, విద్యా రంగ అభివృద్ధి, గ్రామాలు–పట్టణాల్లో రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్, పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన, ఎన్ఎస్‌యూఐ నాయకులు, సింగరేణి సిబ్బంది, మున్సిపల్ కార్మికులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి - సిపిఐ

- మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేత

విజేత, సత్తుపల్లి : ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయిలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. సత్తుపల్లి ఎంబీ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల తరఫున పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆది నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే చెరుకుపల్లి పంచాయతీ పరిధిలోని తుమ్మలనగర్ గ్రామంలో గత 40 ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటిందని, వాటిని తొలగించి మళ్లీ సాగుకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా ఆర్‌వైఎఫ్ఆర్ పట్టాలు పొందిన భూమిలో వికలాంగుడు తాటి వీరభద్రం ఇంటి నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఇంటి నిర్మాణానికి అనుమతి కల్పించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిపారు.రామానగరం గ్రామ రైతులు ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఐదు కిలోల వరకు కోత విధించడంతో పాటు మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రైతుల తరఫున ఈ సమస్యను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.ఇక వేంసూరు మండల ఉపాధి హామీ పథకంలో ఏపీఓ ఇన్‌చార్జ్ వ్యవహారశైలి కార్మికులకు ఇబ్బందులు కలిగించేలా ఉందని, ఉపాధి హామీ చట్టాన్ని హేళన చేస్తూ మాట్లాడుతున్నారని, కూలీలను బెదిరించడం, ప్రశ్నించిన వారిని పనులకు పిలవకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. దీనిపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా, జిల్లా ఉపాధి హామీ అధికారులను పిలిపించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించినట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయిలను కోరింది.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు తాటి వీరభద్రం, తాటి రాజులు, తాటి కుమారి, మహిళా సమాఖ్య జిల్లా కోశాధికారి ఎస్‌కే రంజాన్ బీ, రైతులు దండు అప్పారావు, కాటాల వెంకటరామయ్య, తాటి రాజమ్మ, రామానగరం సర్పంచ్ ఒంటెద్దు వెంకటమ్మ సాయిలు, గడ్డం రాజులు, తిరుపతమ్మతో పాటు వేంసూరు మండల ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం - పోలీసుల హెచ్చరిక

విజేత, కంగ్టి : బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులు, గోవులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. పండుగ సమయాల్లో కొంత మంది నిబంధనలను ఉల్లం ఘిస్తూ పశువులను అనధికారికంగా తర లించే ప్రయత్నాలు చేస్తున్న నేప థ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రధాన రహదారులు, చెక్ పోస్టు లు, గ్రామీణ మార్గాల వద్ద పోలీ సులు నిరంతర తనిఖీలు నిర్వహి స్తున్నారని పేర్కొన్నారు. పశువుల ను రవాణా చేసే సమయంలో తప్ప నిసరిగా పశువైద్య అధికారుల అనుమతి పత్రాలు, కొనుగోలు

రసీదులు, సంబంధిత ధృవపత్రా లు వెంట ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. సరైన పత్రాలు లేకుండా లేదా అనుమానాస్పద పరిస్థితుల్లో పశువులను తరలిస్తే వెంటనే వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించా రు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి నట్లు తెలిపారు.పశువుల సంక్షేమ నిబంధనలు పాటించకుండా వాటి ని కిక్కిరిసిన వాహనాల్లో తరలిం చడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యల వల్ల జంతువులకు ఇబ్బందు లు కలుగుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రతి వాహనాన్ని తని ఖీ చేసి నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తామని తెలి పారు. రాత్రి వేళల్లో కూడా ప్రత్యేక పోలీసు బృందాలు పహారా నిర్వ హిస్తాయని వెల్లడించారు. అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఎవరైనా గమనించినట్లయితే తమ పరిధిలో ని సమీప పోలీసు స్టేషన్‌కు వెంట నే సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకా రంతోనే ఇటువంటి అక్రమాలను అరికట్టడం సాధ్యమవుతుందని చె ప్పారు. చట్టాన్ని ఉల్లంఘించే వారి పై ఎలాంటి రాజకీయ, సామాజిక ఒత్తిళ్లకు లోబడకుండా కఠిన చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశా రు. బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప శువుల రవాణాలో ప్రభుత్వ నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానా స్పద వాహనాలపై సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్య లు తీసుకుంటామని తెలి పారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమం

- **అన్ని రకాల పెన్షన్ దారులు ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**
- **డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్..**

విజేత గజ్వేల్ : పెన్షన్ దారులలో అనర్హులను ఏరు వేయుటకు ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ కార్యక్ర మాన్ని చేపట్టిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ లలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫేస్ రికగ్ని షన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వము నుండి లబ్ధి పొందే అన్ని రకాల పెన్షన్ దారులు తప్పనిసరిగా ఫేస్ రికగ్నిషన్ చేయించుకోవాలని డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు సూచించారు. ఈ పేస్ రికగ్నిషన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్న పెన్షన్ దారులలో అనర్హులను ప్రభుత్వం ఏరువేస్తుందని అర్హులకు మాత్రమే పెన్షన్ లభిస్తుందని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు అందజేసినం దుకు మున్సిపల్ సిబ్బందికి డబల్ బెడ్ రూమ్ కమిటీ తరఫున ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్ర

మంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ సభ్యులు ప్రజలు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

గణేష్ గడ్డ దేవాలయానికి ప్రత్యేక ర్యాంపు

- **పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **జాతీయ రహదారి విస్తరణ అధికారులతో సమీక్ష**

పటాన్చెరు విజేత : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక గణపతి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ప్రత్యేక ర్యాంపు, మెట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం జాతీయ రహదారి విస్తరణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, ఆలయ కమిటీ పాలకవర్గం, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయం సమీపంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే గణేష్ గడ్డ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని తెలిపారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుడి సమీపంలో చేపడుతున్న పనుల మూలంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ రహదారి నుండి నేరుగా దేవాలయం పరిసరాల్లోకి వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు, స్వాగత తోరణం నుండి ఆలయం

వరకు మెట్ల నిర్మాణం, నూతన ఆర్చి,.గుడి చుట్టూ 50 అడుగుల సామర్థ్యంతో సిసి ఫ్లోరింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పైన పేర్కొన్న పనులన్నీ పూర్తి చేయాలని జాతీయ రహదా రుల డిఈ రామకృష్ణను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తక పోతే.. గుడి సమీపంలో అండర్ పాసెజ్ సైతం నిర్మించాలని అధికారు లకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, స్థానిక కౌన్సిలర్లు రాజు, లత, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

బోనాల జాతరకు రావాలని మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక అందజేత

విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మేజర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో జరిగే శ్రీ పెద్దమ్మ తల్లి మహంకాళమ్మ తల్లి కనకదుర్గమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కు రావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జిల్లా డీ సీ సి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి గజ్వేల్ మార్కెట్ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ని జగదేవపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర రాము,వార్డు సభ్యులు కొత్త మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరి పంట అగ్నికి ఆహుతి

విజేత ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన అగ్నిప్ర మాదం పలువురు రైతులను తీవ్ర నష్టంలోకి నెట్టింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడం ద్వారా అనంతారం గ్రామానికి చెందిన కైరి పరుశురాం సాగు చేసిన సుమారు ఒక ఎకరం వరి పంట మంటల్లో పూర్తిగా దగ్ధమైంది.పక్కనే ఉన్న పొలం వైపు నుంచి వచ్చిన మంటలు వేగంగా వ్యాపించి పంటను కాల్చివేశాయి.అంతటితో ఆగకుండా పొలంలో ఉన్న చాటర్లు,బోరు మోటార్,విద్యుత్ వైర్లు కూడా అగ్నికి ఆహుత య్యాయి.కైరి పరుశురాంతో పాటు చుట్టుప క్కల ఉన్న మరో ఐదుగురు రైతు కుటుంబాలు కూడా ఈ అగ్నిప్రమాదంతో నష్టపోయాయి. దారవేణి దేవయ్యకు చెందిన వరి కుప్ప

వేసుకున్న గడ్డి పూర్తిగా కాలిపోగా,దారవేణి ఎల్లయ్యకు చెందిన రెండు వరి కుప్పల గడ్డాలు మంటల్లో దగ్ధమయ్యాయి.అలాగే దారవేణి శ్రీనుకు చెందిన బోరు చాటర్లు,వో ల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా కాలిపోయాయి.ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటలు,కూడబెట్టుకున్న వ్యవసాయ సామగ్రి క్షణాల్లో బూడిద కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అభివృద్ధి, రైతు, తాగునీరు, రోడ్లు, భవనాలు, విద్య, విద్యుత్ తదితర అంశాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రధాన డిమాండ్లు – సూచనలు

★ SDF కింద రూ.5 కోట్లతో నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల లేఖను కలెక్టర్‌కు సమర్పించారు.

★ మాజీ సర్పంచులకు సంబంధించిన 15వ ఫైనాన్స్ నిధులను వెంటనే గ్రామపంచాయతీలకు సమాన ప్రాధాన్యతతో విడుదల చేయాలని కోరారు.

★ జొన్నలు, మక్కలు, శనిగల కొనుగోళ్లు నిలిచిపోయా యని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

★ వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఇబ్బందులు పెడు తున్నారని, నిర్లక్ష్యం కొనసాగితే అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.

★ గన్నీ బ్యాగుల సరఫరా ఆలస్యం, లారీల కొరతపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

★ చేర్లగోపులారం, ముబారక్‌పూర్–ఏ గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే చర్యలు తీసుకోవా లని కోరారు.

★ ముబారక్‌పూర్–ఏ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు మోరం రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

★ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎమ్మెల్యే కోటా కింద మంత్రి సూచించిన విధంగా 40 శాతం మంజూరు ఇవ్వాలని కోరగా, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

★ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన సదాశివపేట ఎంపీపీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు.

★ సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

★ నర్సింగ్ కాలేజీలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తే వెంటనే వినియోగంలోకి వస్తుందని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

★ NHAI రోడ్డు పనులను వేగవంతం చేయాలని సూచించారు.

★ HMDA ఆధ్వర్యంలో సంగారెడ్డి బైపాస్ వద్ద చేపడు తున్న 80 ఫీట్ల రోడ్డు అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

★ రెండు పట్టణాలకు SDF నిధుల మంజూరు, సంగారెడ్డి పట్టణంలో TUFIDC నిధుల విడుదల అంశాలపై చర్చించారు.

★ మునిదేవునిపల్లి గ్రామ అవసరాల కోసం 20 ఎకరాల భూమి కేటాయించాలని కోరారు.

★ సదాశివపేట, సంగారెడ్డి, రాజంపేట, పెద్దాపూర్, అరుట్ల ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

★ 2026–27 సంవత్సరానికి రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

★ కంది మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో MPUPS పాఠశాల భవన నిర్మాణానికి భూమి కేటాయించా లని కోరారు.

★ సంగారెడ్డి, సదాశివపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

★ సంగారెడ్డిలో మినీ హజ్ హౌస్ పూర్తి పనులకు అదనపు నిధులు విడుదల చేయాలని, అమృత్ పథకం పనులను వేగవంతం చేయాలని కోరారు.

★ కంది మండలంలో కొత్త MPP భవనానికి రూ.2 కోట్ల మంజూరు రద్దయిన నేపథ్యంలో, SDF, TUFIDC, MRR గ్రాంట్ పనులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

★ బేగంపేట్ గ్రామంలో గ్రామకంఠం భూములపై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

★ ఇంద్రకరణ్, కంది, అరుట్ల, ఫసల్వాడి ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు కేటాయించాల్సిన 600 గజాల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు.

★ సంగారెడ్డి – మదీనగూడ NHAI రహదారి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.

కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం... రోడ్డెక్కిన రైతన్నలు..

- మద్దతు తెలిపిన బిఆర్ఎస్, సీపీఎం పార్టీలు

విజేత, వలిగొండ : ధాన్యం కొనుగోళ్ల జపం పై రైతులు, టిఆర్ఎస్,సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రభుత్వం, అధికారుల,నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ధాన్యం కొనుగోలు చేయాలని,టిఆర్ఎస్,సిపిఎం నాయకులు,రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి – చిట్యాల ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వగ్రామమైన వలిగొండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు.ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ధ్వజమెత్తారు.లారీలు పంపకుండా,ధాన్యాన్ని మిల్లులకు తర లించకుండా కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచడంతో,బస్తాలు చెదలు పడుతున్నాయని,ఆవేదన వ్యక్తం చేశారు.నెల రోజుల క్రితం కేంద్రంలో ధాన్యం అరబోసి నిరీక్షిస్తున్నామని వారు వాపోయారు.వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోయే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.చేతగాని ప్రభుత్వం దిగిపోవాలని,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇప్పటికైనా జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు,స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసారన్నారు. ఆరుగాలం కష్ట పడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే,ధాన్యాన్ని కొనే నాధుడే కరువయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయని, కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు.ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ దశరథ, ఎస్ఐ యుగంధర్ గౌడ్,లు అక్కడికి చేరుకొని రైతులతో,టిఆర్ఎస్,సీపీఎం, నాయకులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలను పంపించి కొనుగోళ్లను వేగవంతం చేస్తామని,హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గంటన్నరుకు పైగా జరిగిన ఆందోళనలో భువనగిరి – చిట్యాల ప్రధాన రహదారిపై ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, సిపిఎం,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించిన సర్పంచ్ రామకోటిరెడ్డి.

విజేత, చింతలపాలెం : చింతలపాలెం మండల పరిధిలోని ఎర్రగుంట తండా గ్రామం వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులున్న కంపచెట్లను మరియు బండరాళ్లు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి.ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో కంపచెట్ల నుంచి తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగాల అనంతమ్మ పుల్లయ్య.వార్డ మెంబర్లు రామిరెడ్డి.షేక్ మస్తాన్ షేక్.మౌలా షేక్ రియాజ్ షేక్ మై బెల్లి మాజీ ఎంపీటీసీలు తోడేటి మహత్యం అమరబోయిన శీను ఎర్రగుంట సర్పంచ్ భూక్య రవి పరిమి నరసింహారావు జనగాబ్రహ్మం రెక్కల గోపిరెడ్డి గోపిరెడ్డి తన్నీరు శీను పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తున్నప్పటికీ సకాలంలో కొనుగోలు జరగా రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సిబ్బంది లేకపోవడం ,తూకం ప్రక్రియ ఆలస్యం కావడం హమాలీల కొరత, రవాణా సమస్యల కారణంగా రైతులు రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులకు కనీస సౌకర్యాలు కల్పించి వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భానోత్ నరేందర్ నాయక్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లూ నర్సింహ యాదవ్, దానబోయిన సత్యనారాయణ, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు భినారం కనకయ్య, పాముల రామచంద్రం, చిలుకూరి రమేష్, జహంగీర్, కనుగంటి భాను పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

విజేత, యాదాద్రి భువనగిరి :
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో కొండమడుగు, బీబీనగర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అనురాగ్ జయంతి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణాల పురోగతి, మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనులను సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొండమడుగు గ్రామంలో మొత్తం ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారో, ప్రస్తుతం ఎన్ని ఇండ్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు కోరారు. ముఖ్యంగా కరెంటు కనెక్షన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న విద్యుత్ మరియు డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిష్పాక్షికంగా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ అలివేలు, నిజంగా ఈ శ్రీరాములు, పంచాయతీ రాజ్ అధికారి దాసయ్య మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

- పట్టణ అధ్యక్షుల తుమ్ మధు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల కార్యక్రమం

విజేత, కరీంనగర్ : ఐటీ విప్లవం 18 ఏళ్లకే ఓటు హక్కు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనం తుమ్ మధు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుభారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వేములవాడ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్ మధు మాట్లాడుతూ దేశ సాంకేతిక సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారుఅనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు భారతదేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక రంగ వృద్ధికి, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి దేశ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత వసతితో కూడిన విద్యను అందించడం కోసం దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని నాయకులు కొనియాడారు దేశంలో అంతర్గత భద్రత శాంతిని పెంపొందించడానికి అస్సాం మిజోరాం పంజాబ్ ప్రాంతాలలో చారిత్రాత్మక శాంతి ఒప్పందాలను కుదుర్చుకున్నారని గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్ కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్ కొక్కుల బాలకృష్ణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమురయ్య పీర్ మొహమ్మద్ దుర్గం పరశురాం కట్కూరి శ్రీనివాస్ ఇన్నారెడ్డి ముప్పిడి శ్రీధర్ అక్కనపల్లి నరేష్ నాగుల విష్ణు దండుగుల తిరుపతి నాగుల మహేష్ నాగుల రవీందర్ అంబాటి చందు దాడి మల్లేశం కూర దేవయ్య దేవేంద్ర పల్లెపు రాజేందర్ పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు

అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బీఎల్ఏలను నియమించి బూత్ స్థాయిలో రాజకీయ పార్టీలు పర్యవేక్షణ చేయాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

విజేత, కరీంనగర్ ప్రతినిధి :
జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూఅక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 నాటి ఎస్ఐఆర్ ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారుజూన్ మొదటి వారంలో మండల స్థాయిలో బీఎల్వోలు, బీఎల్ఏలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. జూన్ 15 నుంచి 24 వరకు ఎస్ఐఆర్‌లో పాల్గొనే బీఎల్వోలు, ఇతర సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నుంచి నమోదు ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు. 2002 ఎస్ఐఆర్ జాబితాలో లేని ప్రతి ఒక్కరూ తిరిగి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎలవ్ోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సరిగా కాకపోతే ఎన్నికల అధికారులు సంబంధిత వారికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పసెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు voter.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం–6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేశ సాంకేతికరంగ అభివృద్ధిలో.. ఆధునీకరణలో.. రాజీవ్ గాంధీ పాత్ర చిరస్మరణీయం..!

విజేత, మామడ : భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సాంకేతిక రంగ అభివృద్ధికి, యువతకు అవకాశాల కల్పనకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ఆధునికీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్ దేవరకోట ఆలయ చైర్మన్ అమెడ శ్రీనివాస్,జిల్లా డిసిసి కమిటీ సభ్యులు,గాజుల రవికుమార్, జిషణ్ అలీ , దేవర కోట ఆలయ మాజీ చైర్మన్ కొండ శ్రీనివాస్, అయ్యనగారి పోషెట్టి ,అర్షద్, గడ్డం నర్సన్న , మూడరపు గంగాధర్, ఖలీల్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రమేష్, అరవింద్ కుమార్ పుధారి, శివ పుధారి, మరియు కాంగ్రెస్ పార్టీ

నాయకులు పాల్గొన్నారు

జిల్లాస్థాయి" ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక " కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ భవ్యష్ మిశ్రా

విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి:
రేపటి (మే 22) జిల్లా స్థాయి "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణపై, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేపటి రోజున కలెక్టరేట్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. సరిపడిన సీటింగ్ ఏర్పాటు చేయాలని వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని అన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే, రాబోయే రోజుల్లో చేయబోయే పనుల గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. వివిధ పథకాలు జిల్లా ప్రజలకు పొందిన లబ్ధి వివరాలను వివరించాలన్నారు. అనంతరం రేపటి కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, విద్యాశాఖ అధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిడబ్ల్యుఓ వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : భారత రత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల బలోపేతానికి రాజీవ్ గాంధీ కీలకంగా పనిచేశారన్నారు. యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మమ్మాయి రమేష్, కిషన్ పటేల్, పతంగి కిషన్,ప్రేమ్ నాథ్ రెడ్డి,


రోళ్ళ బాలాజీ,గోవింద్ పటేల్, బాలాజీ, పోతాజీ,దిగంబర్ , సుభాష్ పాల్గొన్నారు

నేటి ఆధునిక సాంకేతికతకు ఆద్యుడు రాజీవ్ గాంధీ..!

విజేత మామడ : రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లత ఆదేశానుసారం గురువారం రోజు మండలంలో నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని మామడ మండల మహిళా అధ్యక్షురాలు బంక లక్ష్మి ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భవాని మాట్లాడుతూ దేశ సాంకేతిక రంగంలో అభివృద్ధికి యువతకు అవకాశాలు కల్పించి ఆధునిక రంగంలో ఆయన కీలక పాత్ర పోషించారనీ కొనియాడారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన నాయకుడు అని కొనియాడుతూ భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సత్తెవ్వ,లక్ష్మి

సుజాత మరియు మహిళా కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు మరింత వేగవంతంగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

విజేత మామడ : జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం, తూకం వేసిన ధాన్యం ఎంత ఉందో వాకబు చేశారు. తగినంత మంది హమాలీలు, లారీల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయ లక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

విజేత, నిర్మల్ జిల్లా ప్రతినిధి : నిర్మల్ జిల్లా సారంగాపూర మండలం కౌట్ల(బీ)గ్రామంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లే వరి కొనుగోలు ఆలస్యమవుతుందని మండిపడ్డారు. పది రోజులలో మరి కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యా విధానం

- పొన్కల్ లో ప్రారంభం కానున్న ప్రీ ప్రైమరీ స్కూలు

విజేత మామడ : ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికకార్యక్రమంలో భాగంగా గురువారం రోజు పొన్కల్ ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ టీచర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ తెలిపారు,అలాగే విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని తల్లిదండ్రులను కోరడం కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లిన తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనం అందులో ఉండే సౌకర్యాలను వివరించడం జరిగిందని తెలిపారు.ఇంకా ఆయన మాట్లాడుతూ..ఈ సంవత్సరం పొన్కల్ గ్రామానికి సంబంధించి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు కూడా ప్రారంభమవుతుండడం శుభసూచకం.. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు యూకేజీ నుండి ఇక్కడే విద్యార్థులకు విద్యను అందించడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని పొన్కల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

విజేత మామడ : వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజీబీవి) లో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని (సమ్మర్ క్యాంప్) జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో విద్యార్థినులకు నేర్పిస్తున్న వివిధ రకాల నైపుణ్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్ ల ద్వారా విద్యార్థులకు డాన్స్, పాటలు, యోగా, పెయింటింగ్, ఆటలు, కళలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారని, విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా ప్రయోగాత్మకంగా పాఠాలు బోధించారు. కేవలం పుస్తకాల్లోని చదువే కాకుండా, నిత్య జీవితంలో విషయాలను ఎలా అర్థం చేసుకోవాలో ఉదాహరణలతో వివరించారు. అనంతరం విద్యార్థినులకు కొన్ని ప్రశ్నలు వేసి, వారి విద్యా సామర్థ్యాలు, నైపుణ్యాలను పరీక్షించారు. బాలికలు ఉత్సాహంగా సమాధానాలు చెప్పడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి సెలవులను వృథా చేయకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా కొత్త విషయాలను నేర్చుకుని ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినుల భద్రత, వారికి అందుతున్న వసతులు, తాగునీరు మరియు భోజన సదుపాయాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజేత
మహబూబ్ నగర్
మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట

అదుపు తప్పి కల్వర్టును ఢీకొన్న కారు
ఇద్దరికీ తీవ్ర గాయాలు

విజేత, చిన్నంబావి మండలం : చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వనపర్తి నుంచి పెబ్బేరు మీదుగా స్వగ్రామమైన చుక్కయిపల్లికి వెళ్తున్న టీఎస్ 09 ఈఆర్ 7999 నంబర్ గల కారు అదుపు తప్పి కల్వర్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న చుక్కాయిపల్లి మాజీ రెండవ వార్డ్ కౌన్సిలర్ బడ రెడ్డి రమేష్ బాబు యాదవ్, ఆయన భార్య అనిత తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరిలో ఒక్కరికి ఒక కాళ్లు ఒక్కరికి రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని ఈఎంటీ మేకల శ్రీధర్, పైలెట్ రాఘవేందర్ తెలిపారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బందిని దగడపల్లి గ్రామస్తులు అభినందించారు.

రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

- చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి
- పంచాయతీరాజ్, టెలికాం విప్లవానికి ఆద్యుడని కొనియాడిన నేతలు

విజేత, చొప్పదండి : చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో టెలికాం రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి 18 సంవత్సరాలు దాటిన యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనదేనన్నారు.భవిష్యత్తులో ఆయన ఆలోచనలను, ఆశయాలను భావి తరాలకు అందించేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్,కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి,కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి,కనుమళ్ళ రాజశేఖర్,వడ్లూరి అనుష శ్యామ్ సుందర్,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్,మావూరపు రాములు,ఉప సర్పంచ్ మరం శ్రీనివాస్ టోని,దూస కైలాసపతి, మహేషుని మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ ఈర్ల స్వామి,ఎండీ చాంద్ పాషా,ఎండీ జహంగీర్,ఎండీ రజాక్, మారు తిరుపతి రెడ్డి, మహిళా నాయకురాళ్లు చిలుముల స్వప్న, గుంటి స్వరూప,సోమిడి శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులు
సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్
- గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి

విజేత, చిన్నంబావి మండలం : చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలకు ఉదయం తొందరగా పనులకు వెళ్లాలని సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదాగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకునేల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ మంది ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు, మరియు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అలాగే పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత, గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు, తారాచంద్, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యరెడ్డి, రామన్ గౌడ్, తదితరులు ఈ సందర్భంగా తెలియజేశారు.

పెద్దమారూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు
ఓఆర్ఎస్, అల్పాహారం పంపిణీ

- గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య
- గ్రామ ఉపసర్పంచ్ నరేష్ యాదవ్

విజేత, చిన్నంబావి మండలం : చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్య పరిశీలించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ మంది ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, కే. లక్ష్మయ్య, కల్వకోలు ఉషెనయ్య, గడ్డం నరహరి, సురేందర్ నాయుడు, మూలే రామకృష్ణ, సురేష్, గడ్డం నరసింహ, మద్దిలేటి శివ, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, నారాయణరావు, బత్తుల వెంకటరాముడు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్లాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఢీ
- వ్యక్తి అక్కడికక్కడే మృతి

- మృతుడు వెల్గటూర్ మండలం కిషన్ రావు పేటకు చెందిన సప్ప తిరుపతి

విజేత, చొప్పదండి : చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. టి ఎస్ 02 యూడి 7080 నెంబర్ గల మంచిర్యాల నుండి కరీంనగర్ వైపు వస్తున్న ఆర్టీసీ హైర్ బస్సు,ఎదురుగా కరీంనగర్ నుండి వెల్గటూర్ మండలం కిషన్ రావు పేటకు వెళ్తున్న టి ఎస్ 02ఇఎన్ 5842 నెంబర్ గల బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న సప్ప తిరుపతి అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు సప్ప తిరుపతి, తండ్రి పేరు రాములు. వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ప్రమాద సమాచారం అందుకున్న చొప్పదండి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆర్టీసీ బస్సును, డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కుతరలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి,కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

ఇందుర్తిలో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం
- మంటల్లోచిక్కుకున్న గేదెకు తీవ్ర గాయాలు

విజేత, చిగురుమామిడి : చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో పట్టపగలు భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నర్సింగోజు రాజమౌళి అనే రైతుకు చెందిన లక్ష 20 వేల రూపాయల విలువచేసే చుడి గేదె మంటల్లో చిక్కుకోగా తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు బాధిత రైతు రోధిస్తూ తెలిపారు.అక్కడున్న పశువుల కొట్టంతోపాటు ఐదు వందల గడ్డి కట్టలు పశుగ్రాసం దగ్ధమైనట్లు రైతు రాజమౌళి తెలిపారు. వెంటనే రైతులు ఫైర్ ఇంజన్ కు సమాచార ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. లేకుంటే మరింత భారీ నష్టం జరిగేదని రైతులు వాపోయారు. గేదె 80శాతం కు పైగా మంటల్లో కాలిపోయిందని బాధిత రైతు రాజమౌళిని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

గ్రామాలలో ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం ఎత్తివేతకు అంగీకారం

- కలెక్టర్ చొరవతో కుదిరిన సయోధ్య
- రాష్ట్రంలోనే తొలిసారిగా సర్పంచ్ లు, ట్రాన్స్ జెండర్లతో సమావేశం

విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాలలో ఇటీవల ట్రాన్స్ జెండర్ల రాకపై గ్రామ కమిటీలు నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయం విషయమై జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి మానవతా దృక్పథంతో స్పందిస్తూ సమస్యకు పరిష్కారం చూపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ట్రాన్స్ జెండర్లు, గ్రామ సర్పంచ్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సిరికొండ మండలం మైలారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనతో పాటు మరికొన్ని గ్రామాల్లో జరిగిన ఉదంతాలపై ఎంతో సంయమనంతో కలెక్టర్ ఇరు వర్గాల వాదనలు విన్నారు. వివాహాది శుభకార్యాలు, గృహ ప్రవేశాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు వంటి సమయాలలో ట్రాన్స్ జెండర్లు గ్రామాల్లోకి వచ్చి బలవంతంగా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే అనుచిత ప్రవర్తనతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల సర్పంచ్ లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ట్రాన్స్ జెండర్ల వేషధారణలో కొంతమంది నకిలీలు సైతం వస్తున్నారని, వారి వల్ల మరింతగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. అందువల్లే గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు ట్రాన్స్ జెండర్ల రాకపై నిషేధం విధిస్తూ తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ బహిష్కరణ నిర్ణయాల వల్ల తాము గ్రామాలకు వెళ్లలేకపోతున్నామని, తమ గౌరవానికి భంగం కలుగుతోందని, జీవనోపాధి కోల్పోయామని ట్రాన్స్ జెండర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వేషధారణలో కొంతమంది నకిలీలు వ్యవహరిస్తున్న అసంబద్ధ వైఖరి కారణంగా తమపై ఆంక్షలు విధించడం భావ్యం కాదని ఆవేదన వెలిబుచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సయోధ్య కుదిర్చారు. నకిలీల బెడదను నివారించేందుకు అర్హత కలిగిన వాస్తవంగా ట్రాన్స్ జెండర్లు అయిన వారికి సమగ్ర నిర్ధారణ చేసి జిల్లా సంక్షేమ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ ఐ.డీల ద్వారా నకిలీలను సులభంగా గుర్తిస్తూ, వారి బెడదను నివారించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ట్రాన్స్ జెండర్లు గ్రామాలకు వెళ్లినప్పుడు బలవంతపు వసూళ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని, ఇష్టపూర్వకంగా ఇచ్చినది తీసుకోవాలని ట్రాన్స్ జెండర్లకు హితవు పలికారు. సమాజంలో అనేక మంది ట్రాన్స్ జెండర్లను శివాసత్తులుగా కొలుస్తూ, తమకు తోచిన మేరకు డబ్బులు ఇస్తుంటారని, ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని హితవు పలికారు. ఇకపై ఎక్కడ కూడా బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయవద్దని సూచించారు. ఇందుకు ట్రాన్స్ జెండర్లు అంగీకరిస్తూ, ఇకపై తమ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామాలలో వారి రాకపై నిషేధం విధిస్తూ ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించి, ఆంక్షలను ఎత్తివేసేందుకు గ్రామ సర్పంచ్ లు అంగీకారం ప్రకటించారు. ఎంతో సున్నితమైన సమస్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ చూపి తనదైన శైలిలో పరిష్కరించడం పట్ల ట్రాన్స్ జెండర్లు, సర్పంచ్లు జిల్లా పాలనాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, డీ.డబ్ల్యూ.ఓ పద్మ, ఏ.ఓ రాజబాబు, డీఎల్పీఓలు, ట్రాన్స్ జెండర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి భవనం తుది దశ పనులను పరిశీలించిన కలెక్టర్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ నగరంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన సముదాయంను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను, వాటి నాణ్యతను పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయించాలని, జూన్ 02వ తేదీ లోపు భవన సముదాయాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనం చుట్టూ ప్రహారీ గోడ నిర్మించాలని సూచించారు. తుది దశ పనులను కూడా నాణ్యతతో పూర్తి చేయించి, సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం దోహదపడనున్నందున ఎలాంటి సౌకర్యాలకు తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓసాయన్న, జిల్లా పంచాయతీరాజ్ అధికారి బావయ్య, ఈ.ఈ వీరానంద్, మెప్మా ఏపీడీ మధుసూదన్ ఉన్నారు.

దేశానికి సమాచార సాంకేతిక విప్లవాన్నితెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే

- కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారతదేశంలో "సమాచార సాంకేతిక విప్లవాన్ని" తీసుకొచ్చిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీదేనని, నాటి ఆయన దూరదృష్టి వల్లే ఈ రోజు భారతీయ యువత ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్ వేర్ రంగంలో అగ్రగామిగా నిలిచిందని నిజామాబాద్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, వినాయక నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రామకృష్ణ, నగేష్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నగేష్ రెడ్డి,బొబ్బిలి రామకృష్ణ చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ మే 21 మన దేశ చరిత్రలో ఒక అత్యంత విషాదకరమైన రోజని, భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి నడిపించిన మహానాయకుడు, భారతరత్న, మన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి అని, దేశం కోసం తన ప్రాణాలనే అర్పించిన ఆ అమరవీరుడికి ఈ సందర్భంగా మనం ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ కేవలం 40 ఏళ్ల వయసులోనే దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టి, భారతదేశ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. ఆయనది యువ రక్తం, ఆధునిక ఆలోచనలు అని పేర్కొన్నారు. ఈ రోజు మనం వాడుతున్న స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్ వీటన్నింటికీ పునాది వేసింది రాజీవ్ గాంధే అని, ఆయనే యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం ఉండాలని, ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత కూడా ఆయనదేనని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు స్వయంప్రతిపత్తిని, అధికారాలను కట్టబెట్టారన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తరుణంలో, ఉగ్రవాదం రూపంలో ఆయనను మనం కోల్పోయామని,ఆయన మరణం దేశానికి తీరని లోటని, అందుకే రాజీవ్ గాంధీ బలిదానానికి గుర్తుగా ప్రతి ఏటా మే 21ని మనం "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం" గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. హింస, ఉగ్రవాదం వల్ల సమాజానికి నష్టమే తప్ప లాభం లేదని చాటిచెప్పడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశమని, అలాగే రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం జిల్లా మీదుగా రాజీవ్ సద్భావన యాత్ర, రాజీవ్ సంస్మరణ జ్యోతీ యాత్రా తమిళనాడు నుండి ఢిల్లీ వెళ్లే క్రమంలో జిల్లాలో కూడా అట్టహాసంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్,మేయర్ ఉమారాణి , పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తవత్సలం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తారా చాంద్,కౌడపు శరత్,వేంపల్లి రత్నాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, కంజర్ రవి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐ.డీ.ఓ సీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా పాలన సభలను విజయవంతంగా నిర్వహించగా, జిల్లా స్థాయి సమావేశాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గ నిర్దేశంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.00 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండగా, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కానున్నారు. తుది ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి గీత క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

పైప్ లైన్ లీకేజిలపై శాశ్వత పరిష్కారం చూపాలి

- గంజ్ కమాన్ వద్ద డ్రైనేజీ సమస్య తీర్చరా
- టెండర్లు పూర్తయిన పనులు ఎందుకు ప్రారంభించడం లేదు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టండి
- కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే ధన్ పాల్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని గంజ్ కమాన్ వద్ద గత కొన్ని రోజులుగా నెలకొన్న డ్రైనేజీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. టెండర్లు పూర్తయిన పనులు ఎందుకు ప్రారంభించలేదని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ ను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్టులో వేయాలన్నారు. వచ్చే మూడు రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. గురువారం నగరంలోని మార్వాడి గల్లీ, మిర్చి కాంపౌండ్ వద్ద లీకైన పైప్ లైన్ ను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు రోజులుగా మంచినీటి పైప్ లైన్ లీకేజీకి గురైందని, దీంతో మురికి నీరు కలుషితమై నలాల్లోకి వస్తున్నాయన్నారు. మూడు రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్పందించకపోవడం తగదన్నారు. ఏళ్లుగా ఉన్న పాత లైన్ ను సర్వే చేపట్టి శాశ్వత పరిష్కారం చేపట్టాలన్నారు. నూతన పైప్ లైన్ వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సైతం కార్పొరేటర్లకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. అలాగే మిర్చి కాంపౌండ్ లో చేతిపంపులు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ బంటు ప్రీతి , కార్పొరేషన్ ఏఈ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

కులగణన పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- కేంద్రం ఓబీసీ కుటుంబాలను లెక్కించాలి
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు నిన్న ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం, సుప్రీంకోర్టు తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు లాంటిదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నరాల సుధాకర్ విలేఖరులతో మాట్లాడుతూ....ఈరోజు సుప్రీంకోర్టు బీసీ కులం చేయాలని ఇచ్చిన తీర్పుకు ముఖ్య కారణం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమేనని అన్నారు.దేశవ్యాప్తంగా బీసీ జనాభా ను లెక్కించాలని, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు దక్కాలని తాము దశబ్దాలుగా, చేసిన పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని ఆయన తెలిపారు కులగనన చేస్తామని హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయాలని చూసిందని, సుప్రీంకోర్టు తీర్పుతో నైనా కేంద్ర ప్రభుత్వం తమ మనసు మార్చుకుని ప్రస్తుతం మొదటి దఫా జరుగుతున్న కుటుంబాల లెక్కింపులో బీసీ కుటుంబాల లెక్కింపు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ జనాభా లెక్కలను సుప్రీంకోర్టు సమర్థించినందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధన్యవాదాలు అని నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ అన్నారు.ఈ పత్రికా విలేకరుల సమావేశంలో కరిపె రవీందర్, మాడ వేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, సాయి బసవ, కొట్టూరు చంద్రకాంత్, శ్రీలత, బగ్గలి అజయ్, సుర్నార్ విజయ్, చెరుకు లక్ష్మణ్ గౌడ్, సురేందర్, దేశాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పసుమర్రు గ్రామంలో పోలీసుల భారీ కార్డెన్ సెర్చ్

- 54 బైక్‌లు, 2 ఆటోలు సీజ్

విజేత చిలకలూరిపేట : పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నరసరావు పేట డిఎస్పి ఆధ్వర్యంలో పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పసుమర్రు గ్రామంలో పోలీసులు భారీ కార్డెన్ సెర్చ్ తనిఖీలు నిర్వ హించారు. ఈ విస్తృత తనిఖీల్లో ఐదుగురు సీఐలు, 10 మంది ఎస్ఐలతో పాటు 70 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ఇల్లాఇల్లు జల్లెడ పట్టిన పోలీసులు, ఎలాంటి సరైన పత్రాలు లేని 54 మోటార్ సైకిళ్లను, 2 ఆటోలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, కొట్లాటలు జరగ కుండా శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని అధికారులు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు మరియు అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు గాను ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

లక్ష్మమ్మ కు ఘణ నివాళులు అర్పించిన

వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్

విజేత, రామసముద్రం : మదనపల్లె నియో జకర్గం రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్నిపల్లె గ్రామానికి హరినాథ్ తల్లి లక్ష్మమ్మ వయ సురిత్యా మరణించిన విషయం తెలుసు కుని ఆమె భౌతికకాయానికి ఘణ నివాళు లర్పించి హరినా థ్ కుటుంబ సభ్యులను ఓదార్చి న నిసార్ అహ్మద్ లక్ష్మమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.నివాళులర్పించిన మదనపల్లి వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్ అహ్మద్, వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు కేశవరెడ్డి, వి ఎస్ రెడ్డి,ఎల్ రఘునాథ్ రెడ్డి, నంద కిషోర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, ప్రసాద్, కొత్తపల్లి నాగార్జున తిమ్మారెడ్డి,అభి వర్షిత్ రెడ్డి మండ లవైసీపీ పార్టీ బిసి అధ్యక్షులు రెడ్డివీరే గౌడ్, శ్రీనివాసులు రెడ్డి,దిన్ని పల్లె రమేష్,ఇమ్రాన్ బాషా,ఫయాజ్ ఖాన్ కార్యకర్తలు, బంధువులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో సాధారణ సర్వ సభ్య సమావేశం

విజేత రామసముద్రం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎంపిపి రమణారెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు గజ్జల సీతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా శాఖల అధికారులతో, ప్రజాప్రతినిధులతో రమణారెడ్డి లతీఫ్ ఖాన్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, రాబోయే రోజుల్లో వర్షాకాలం రైతులకు సబ్సిడీ విత్తనాలు కొరత లేకుండా చూడాలని ఏ వో జాఫర్ కు తెలియజేసారు, విద్యుత్ సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు, విద్యశాఖ పై ఎం ఈ వో హేమలత ను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15000 వేలు ప్రభుత్వం అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేయాలని, గ్రామాల్లోని పాఠశాల భవనాలు అంగన్వాడీ సూపర్ వైజర్ రమాదేవి తో మాట్లాడుతూ చిన్న పిల్లలు, గర్భణీ స్త్రీ లపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమెకు తెలియజేసారు,పంచాయతీ కార్యదర్శుల తో మాట్లాడుతూ ఎక్కడా కూడ త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, వీధిలైట్ల నిర్వహణ సక్రమంగా ఉండేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతి కార్యదర్శులకు తెలియజేసారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి రమణారెడ్డి ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, సింగిల్ విండో అధ్యక్షులు గజ్జలసీ తయ్య ఎంపిడిఓ 1అన్నపూర్ణ, డిప్యుటీ ఎంపిడిఓ కృష్ణవేణి, ఏ పీ ఎం మాధవి, ఏపీ వో జాఫర్ అంగన్వాడీ సూపర్ వైజర్ రమాదేవి, హౌసింగ్ రాజేశ్వరి, పంచాయతీ కార్యద ర్శులు వైస్ ఎంపిపి గంగాధర్ నాయుడు,ఎంపీటీసీలు, శైలజ రాధారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పద్మావతి,ఎంపిడిఓ కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

మంచి పాలనకు మద్దతుగా నిలవండి

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పరిపాలనకు ప్రజలు మద్దతుగా నిల వాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడే పల్లిగూడెం నియోజక వర్గం పెంటపాడు మండలం ముదునూరులో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ,ప్రజల వద్దకే పాలన, మన కోసం మన ఎమ్మెల్యే 'ప్రజాదర్బార్' ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమా లలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించవలసిం దిగా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అవినీతి, అరాచక పాలనతో ప్రజాధనాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం లో అవినీతి లేని బాధ్యతాయు తమైన పరిపాలన అందిస్తున్నా మన్నారు. రైతుల భూములకు పాస్ బుక్ లపై జగన్ ఫోటోలు వేసుకొని, ఇబ్బందులు కల్పించారన్నారు.కూటమిపాల నలో రాజ ముద్ర తో పాస్ బుక్కులు అందిస్తున్నామని అన్నారు. రైతుల ధాన్యానికి 24 గంటల్లో సొమ్ములు ఖాతాలో జమ చేస్తున్నామని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి ఎటువంటి అవినీతి లేకుండా అందిస్తున్నామని చెప్పారు. ఎక్కడ అవినీతి జరిగినా సహించబోమని హెచ్చరించారు. ఎవరైనా లంచం అడిగితే వెంటనే తన కార్యాలయానికి తెలియజేయా లన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జునరావు,ఎండిఓ ప్రసాద్,బిజెపి ఇంచార్జ్ ఈతకోటి తాతాజీ,పుల్ల బాబి, ఎంపీపీ కట్టుపోయిన వెంకట లక్ష్మి, ఆకాశపు స్వామి, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్, మద్దాల మణికు మార్, కిలపర్తి వెంకటరావు, దత్తు ప్రసాద్, బరోడా శ్రీను, దాసరి అప్పన్న, బేతిన గిరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కొనగల హరినాథ్, వాడపల్లి సుబ్బరాజు, చెరుకూరి సోమశేఖర్, బుద్ధన నారాయణ, పసల కొండ, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు,

దళితులను మోసం చేసిన వైసీపీ - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: దళితుల పార్టీ అని చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి నే మోసం చేసిందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. మండలంలోని అప్పారావు పేటలో సుమారు 150 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో జనసేనలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం వచ్చిన జనసేన పార్టీ బలపడ డం అంటే జనం బలపడడమే నని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాదేపల్లి నాగరాజు, కొండపల్లి ఈశ్వరరావు, మాదేపల్లి రంగారావు, మాదేపల్లి సూర్యనారా యణ, మాదేపల్లి శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీను, కట్ట అన్నవరం, ఖండవల్లి శ్రీనివాసు, షేక్ అలీ సాహెబ్, వెంప వీరయ్య, 100 మంది, వెంకట్రావు పాలెం నుంచి మాదాసు సురేష్ ఆధ్వర్యంలో 50 మంది జనసేన పార్టీలో చేరారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేసే పార్టీని ఎండగట్టాలని, దేశ సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతు న్న కూటమి సర్కార్కు మరొకసారి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యం గా ఎస్సీ కులం అంటే నమ్మక మైన కులమని గతంలో ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని తమకు కాంగ్రెస్ వెన్నంటి ఉందనే నమ్మకంతో నేటికీ ఎస్సీ సామాజిక వర్గం కాంగ్రెస్ వెనకాల ఉందని పిల్ల కాంగ్రెస్ అని చెప్పుకుని వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ఎస్సీలకు వచ్చే నిధులను కూడా దారి మళ్లించి వారికి అన్యాయం చేసిందని మండిపడ్డారు. 2019 నుంచి జనసేనలో తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ఆయన స్పష్టం చేస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. కార్యక్రమానికి మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించగా నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గంధం ఏడుకొండలు, మాజీ ఉపసర్పంచ్ నార్పరెడ్డి దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు సిద్ధ వీర్రాజు పాల్గొన్నారు.

భీమవరంలో మెడికల్ షాపు యజమానుల సమ్మె..

- నిరసన తెలియ జేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రం

విజేత, భీమవరం : దేశావ్యాప్త మందుల దుకాణాల బంద్ నేపథ్యంలో బుధవారం భీమవరం లోని మెడికల్ షాపు యజమానులు పట్టణంలో ఒక్క రోజు సమ్మె నిర్వ హించి కార్పొరేట్ మెడికల్ సంస్థలు వ్యవహారి స్తున్న విధానాలను తప్పుబట్టారు.స్థానిక సంస్థలైన మందుల షాపులకు గండి కొడుతూ ప్రజలను, పేషెంట్లను తక్కువ డిస్కౌంట్ లతో ఆకర్షించి డాక్టర్లు రాసే ప్రెస్క్రిప్షన్ స్థానిక షాపుల్లో లభించగా డిస్కౌంట్ రూపంలో పెద్దఎత్తున వారు స్వలాభం చూసుకుంటూ పట్టణ షాపులను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్య బట్టారు.ఈ క్రమంలో ఔషధ వ్యాపారన్ని కాపాడా లంటూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని అధిక దోపిడీని అరిక ట్టాలని డ్రగ్స్ మరియు కాస్మోటిక్స్ చట్టంలో మార్పు లు సహించబో మని220(ఇ)ప్రభుత్వం ఉపహరించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఛాంబర్ అఫ్ కామర్స్ నుండి తహసీల్దార్ కార్యాల యం వరకు నినాదాలు చేస్తూ అనం తరం తహసీల్దార్ రావి రాంబాబుకు వినతి పత్రం అందించారు.కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు ఎ చలపతి సెక్రటరీ,సుంకర కేశవ ట్రెజరర్ పి యస్ ఎన్ మూర్తి, అసోసి యేషన్ గౌరవాధ్యక్షులు పాపోలు ఏడుకొండలు విజయ్, విశ్వనాధ రాజు, సురేష్, శేఖర్ మెడికల్ షాపు ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక ఉపకారాగారాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

విజేత, భీమవరం : స్థానికంగా వున్న ప్రత్యేక ఉప కారాగారాన్ని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)ఎన్. శ్రీలక్ష్మి సందర్శించి ముద్దాయిలతో మాట్లాడారు. అందరికీ న్యాయవాది ఉన్నారా లేదా అని అడిగి, న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్థోమత లేకపోతే మండల న్యాయ సేవా సంస్థకు అర్జీ చేసుకుంటే ఉచిత న్యాయవాదిని నియమిస్తార న్నారు. జైలు ఉచిత న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్ ద్వారా న్యాయ సహాయ అర్జీలను మండల న్యాయ సేవా సంస్థకు గానీ, న్యాయ స్థానాల దృష్టికి గానీ తీసుకు వస్తే చర్యలు తీసు కుంటారన్నారు. ముద్దాయిలు సత్ప్రవర్తనతో ఉండాలనీ, జైలు నుంచి బయటకు వచ్చాక మీపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల యోగక్షేమా లను చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. ముద్దాయిలు వారి కుటుంబ సభ్యుల పరిస్థితి గురించి ఆలోచన చేయాల న్నారు. జైలులో వున్న ముద్దాయిలు ఏదో ఒక నేరం ఆరోపించబడి వచ్చినవారేనని, నేరం రుజువైతే శిక్షార్హులు అవుతారన్నారు. న్యాయమూర్తి జైలు బ్యారక్ ను, మహిళా బ్యారక్ ను, ఉచిత న్యాయ సేవా కేంద్రాన్ని, వంట గదని, స్టోర్ రూంను, జైలు పరిసరాలను పరిశీలించారు. ముద్దాయిలకు ఇస్తున్న ఆహారాన్ని రుచి చూసారు. ఉచిత న్యాయ సేవా కేంద్రంలో వున్న రిజిస్టర్ లను తనిఖీ చేసారు.ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెం డెంట్ డి.వెంకటగిరి, జైలు ఉచిత న్యాయవాది టి.శ్రీలక్ష్మి, ప్యానల్ న్యాయవాదులు పి.అంబే ద్కర్, కె.వెంకటరమణ, జి. ఉ మారాణి, డి. ఉ ష , ఎ స్. నాగ బాబు, కె.అమూల్య, ఎ.పద్మ, జి.మహిమా జ్యోతి, బి.సు నీత, ఎన్.మాలిక, బి.సురేష్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు జెఎస్.సుధామ, వి.శ్రీలక్ష్మి, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

క్యాన్సర్ నివారణకు హెచ్ పీవి వ్యాక్సిన్లు

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిత్ర హాస్పిటల్లో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ సీతారామలక్ష్మి

విజేత, భీమవరం : క్యాన్సర్ నివారణలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి అన్నారు. మిత్ర హాస్పిటల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2వ బ్యాచ్ లో మరో 50 మందికి మొదటి విడత హెచ్ పివీ వాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని మాజీ ఎంపీ సీతారామలక్ష్మి ప్రారంభించారు. 15 సం రాలు వయసు పైబడిన వారికి మన జిల్లాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాక్సినేషన్ చేస్తారన్నారు. ఈ వ్యాక్సినేషన్లో ముందుగా వ్యాక్సిన్ తీసుకోవడంతో పాటు బూస్టర్ డోసు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మహిళలలో గర్భాశయ ముఖ క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) రాకుండా ఉండడానికి హెచ్ పివి వ్యాక్సిన్ ను 2030 నాటికి అందరికీ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొండా రాంబాబు, మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా 300 మందికి వ్యాక్సిన్ చేయిస్తామని, ఇది ప్రైవేట్ గా వేయించుకుంటే ఒక్కొక్కరికి రూ 12,000 లు అవుతుందని, లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డా సాయిబాబా చుండూరి, డా చుండూరి మల్లేశ్వరి, డా చుండూరి విక్రాంత్, డా చుండూరి ప్రియాంక, డా ఐశ్వర్య, గోపిశెట్టి మురళీ, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీతోనే దేశంలోసాంకేతిక విప్లవానికి నాంది

- భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

విజేత, భీమవరం : దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని, రాజీవ్ గాంధీ బడుగు,బలహీన వర్గాల కోసం సేవలందించిన మహా నీయుడు అని మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు అన్నారు.భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీ బాపిరాజు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రజల గుండెల్లో నిత్య సజీవుడనని, అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని అన్నారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అంకెం సీతారామ్ మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని, దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కిందని, భారత దేశానికి ప్రధాన మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వేగేశ్న గోపాలకృష్ణరాజు, జంపన సుబ్రహ్మణ్యం రాజు, భీమవరం పట్టణ అధ్యక్షులు మద్దాల సాయికుమార్, సోదదశి సిల్వియా, నాచు కృష్ణ మురళి, డా వేమగిరి, పాకర్ల రమేష్ బాబు, షేక్ జలాలుద్దీన్, పాలపర్తి కుమార్, అడబాల శ్రీనివాస్, ఎన్నాపు చిట్టిబాబు, దాసరి శామ్యూల్ వెస్లీ, బల్ల నాయుడు, ఎస్ బోస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దళితులపై హత్యాకాండ..

- తోట సీతారామలక్ష్మి

విజేత, భీమవరం : భీమవరం పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణ 23వ వార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ పాలనలో రాజకీయ హత్యకు గురైన దళిత నాయకుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీ, భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ పాలనలో దళితులపై హత్యకాండ జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ డ్రైవర్ దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను హింసించి, హత్యచేసి అతని ఇంటికి శవాన్ని పార్సిల్ చేశారని, దళిత డాక్టర్ సుధాకర్ కోవిడ్ సమయంలో మాస్క్ అడిగినందుకు పిచ్చివానిగా ముద్రవేసి, విధుల నుండి సస్పెండ్ చేసి వేధించి అంత మొందించారని రాష్ట్రంలోని దళితుల అండతో వైసిపి అధికారం లోకి వచ్చి దళితులపై హత్యా రాజకీయాలు చేసి వారి సంక్షేమం, అభివృద్ధికి ఆటంకం కలిగించారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ వైసిపి హయాంలో దళితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి దళితులను అణిచివేశారని, వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దళితులపై కక్షతో హింసించి రాజకీయ హత్యలు చేశారన్నారు. టిడిపి కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో దళితులపై దమనకాండ జరిగిందని ప్రస్తుత కుటమీ పాలనలో దళితుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఎఏంసి చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసును, డాక్టర్ సుధాకర్ మరణాల పై నాటి వైసిపి ప్రభుత్వ పోలీసు కేసులు విచారణ న్యాయబద్ధంగా జరగలేదని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు గైకొని దళితులకు రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు యేసుపాదం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో దళితుల ఆస్తులకు మాన ప్రాణ రక్షణ లేకుండా పోయిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దళిత ద్రోహిగా వ్యవహరించారని, దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్ళించి దళితులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో దళితులపై జరిగిన ఘోరాలు దళిత సామాజకానికి కనువిప్పు కలిగించే సంఘటనల న్నారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు యళ్ల వెంకటేశ్వరరావు, అనపర్తి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి జగన్ పాలనలో మే 19న ఎమ్మెల్సీ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య, మే 21న ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ సేవలు అందిస్తున్న డాక్టర్ సుధాకర్ మరణాలు వెనుక వైసిపి నాయకుల హస్తం ఉందనె విషయాన్నిదళిత సోదరులు గ్రహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మెరగాని నారాయణమ్మ, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ, ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాత సురేష్ బాబు పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆంబళ్ళ జోగేశ్వరి, టిడిపి నాయకులు కొండ్రు శ్రీనివాస్ నేదునూరి గంగాధర్ తిలక్ యలమంచిలి శ్రీనివాస్ మిర్తిపాటి గున్నేశ్వరరావు భీమనాదం వీర శేషారావు ఎండి షాభు,బండి రాజేష్ ఎండి ఫిరోజ్ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు, ఎస్సీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా ఆవులు దూడలు చూడి పశువుల వధ నిషేధం

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విజేత, భీమవరం : బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న గోవధ నిషేధం మరియు జంతు సంరక్షణ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఆవులు, లేగదూడలు, చూడి పశువులను వధించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో గురువారం జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం ఇంచార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో పోలీస్, రెవిన్యూ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలిసి బక్రీద్ సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమల్లో ఉన్న "ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు జంతు సంరక్షణ చట్టం–1977" ప్రకారం ఆవులు, దూడలు మరియు కొన్ని వర్గాల పశువులను వధించడం నిషేధించబడిందన్నారు. మే 28న జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడా నిషేధిత జంతువుల వధ జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవిన్యూ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా, మార్కెటింగ్ శాఖల సిబ్బందితో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి జిల్లాలో నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా నిషేధిత జంతువుల వధ లేదా అక్రమ రవాణా గుర్తించిన వెంటనే అడ్డుకుని కేసులు నమోదు చేయాలని సూచించారు. జంతువులకు కూడా జీవించే హక్కు ఉందని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. జంతు సంరక్షణ చట్టం–1960 ప్రకారం గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు వంటి జంతువులను మాత్రమే చట్టబద్ధంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. అలాగే వన్యప్రాణి సంరక్షణ చట్టం–1972 ప్రకారం అడవి జంతువులను వేటాడడం లేదా వధించడం నేరమన్నారు. పశువుల రవాణా విషయంలో కూడా నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. సెంట్రల్ మోటార్ వెహికల్స్ యాక్ట్–1989 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం రవాణా శాఖ అనుమతి పొందిన వాహనాల్లో మాత్రమే పశువులను తరలించాల్సి ఉంటుందని తెలిపారు. వాహనాల్లో తగిన స్థలం, గాలి, వెలుతురు, ఆహారం మరియు ప్రాథమిక చికిత్స వసతులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా చట్టపరంగా అనుమతించబడిన జంతువులను మాత్రమే వినియోగించాలని, ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలగకుండా సహకరించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ సీఈవో పి.జగదాంబ, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కోటి లింగరాజు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జవ్వార్ హుస్సేన్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.జయకర్ జాన్సన్, డీపీఆర్ఓ టి.నాగేశ్వరరావు, సీటీఓ డి.శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏడి కె. సునీల్, ఎస్పీసీఏ సభ్యుడు టి.రామకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు

విజేత ఎడ్లపాడు : యడ్లపాడు ప్రపంచ రక్తపోటు వారోత్సవాల మే 18 – 24, సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి. భరద్వాజ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ ఖాసిం బి, ఆరోగ్య కార్యదర్శి పచ్చల రాణి, ఆశా కార్యకర్తలు ఈ పరీక్షలు చేపట్టారు. నిరంతర విధులతో తీవ్ర ఒత్తిడికి గురయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఈ తనిఖీలు ఎంతగానో ఉపయోగపడతాయని వైద్యాధికారి ఈ సందర్భంగా తెలిపారు.

నిజాయితీ చాటుకున్న 102 అంబులెన్స్ పైలెట్

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన పడ్వాల్ బసంతి భర్త ముకేశ్ గారి భార్య 9 నెలల గర్భిణీ. ఆమె స్కానింగ్ కోసం 102 అమ్మఒడి వాహనంలో గుడిహత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో సుమారు రూ.15 వేల విలువైన vivo సెల్‌ఫోన్‌తో పాటు రూ.100 నగదును వాహనంలో మరిచిపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన 102 అంబులెన్స్ పైలెట్ భగత్ నవీన్ కుమార్, ఆశ వర్కర్ గంగమణి ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం బసంతి తమ్ముడు సునీల్ సమక్షంలో సెల్‌ఫోన్ మరియు నగదును తిరిగి అప్పగించారు. పైలెట్ నవీన్ కుమార్ చూపిన నిజాయితీని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది రాజారామ్, తరుణ్ పాల్గొన్నారు.

బజార్ హత్నూర్ PHCలో మాతా శిశు సంక్షేమ కేంద్రం ప్రారంభం

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతా శిశు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన "మదర్ ఫీడింగ్ సెంటర్"ను ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ గోడం నగేష్ ప్రారంభించారు. తల్లులు తమ శిశువులకు ప్రశాంత వాతావరణంలో పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని అన్నారు. మహిళలు, గర్భిణీలు, చిన్నారులకు అందుబాటులో సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలను తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి పతంగి బ్రహ్మానందం, PACS చైర్మన్ వెంకన్న, రైల్వే బోర్డు సభ్యుడు గణేష్ భోసారె, మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కొత్త శంకర్, కేంద్రీ శివ, కనపర్తి చంద్రకాంత్, జాదవ్ రమేష్, మల్లికార్జున్, సూది నందు, వైద్య అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పినపాకలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

విజేత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక, మే 21 : దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పినపాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, జిల్లా కార్యదర్శులు బోడ రమేష్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆధునికీకరణకు, యువత అభివృద్ధికి, సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, విద్యా రంగ ప్రగతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాగబోయిన చందరావు, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వతంత్ర రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి, ముక్కు వెంకటరెడ్డి, మార్త మనోజ్, షేక్ మీరా సాహెబ్, గట్ల బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ నిరాధార ఆరోపణలు

ఎందుకూ పనికిరాని రాజకీయ ప్రకటనలు : ప్రత్తిపాటి

- ప్రజల నాడి గ్రహించలేని నాయకుడు రాజకీయాలకు అనర్హుడు అనేందుకు జగనే ప్రత్యక్ష నిదర్శనం : ప్రత్తిపాటి

విజేత, చిలకలూరిపేట : " అవినీతి, దోపిడీతో పాటు.. అసత్యాలు, అబద్ధాల్లోనూ తనదే పై చేయి అని జగన్ నిరూపిస్తున్నాడు. పార్ట్ టైమ్ రాజకీయాలు.. ఫుల్ టైమ్ ఎంజాయ్ మెంట్ తో అటు బెంగుళూరుకు, ఇటు తాడేపల్లికి తిరగలేక అష్టకష్టాలు పడుతున్న జగన్.. ప్రజలు కష్టాలు పడుతున్నారనడం హాస్యాస్పదంగా ఉంది. ప్రజల నాడి గ్రహించలేని నాయకుడు రాజకీయాలకు అనర్హుడు అనేందుకు జగనే ప్రత్యక్ష నిదర్శనం. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేస్తున్న నిరాధార ఆరోపణలు తన రాజకీయ అసమర్థతకు ప్రబల నిదర్శనాలు. 2019 ఎన్నికల్లో జగన్ వాగ్దానాలు కోటలు దాటితే.... గడప కూడా దాటలేదు. ఐదేళ్లలో ఎప్పుడైనా హామీలు అమలు చేయొచ్చని అధికారాంతం వరకు ప్రజల్ని వంచించిన జగన్.. 20 నెలల్లో 90 శాతం హామీలు అమలు చేసిన చంద్రబాబు సమర్థతను తప్పుపట్టడం సిగ్గుచేటు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. పాలనా వైఫల్యాలపై జగన్ ఎప్పటిలానే పచ్చి అబద్ధాలు చెప్పారు. తన నియంత్రత్వ, విద్వంస పాలనతో రాష్ట్రాన్ని రాతియుగంలోకి తీసుకెళ్లింది జగన్ కాదా? తన పిచ్చి నిర్ణయాల ప్రయోగశాలగా రాష్ట్రాన్ని, ప్రజల్ని ప్రయోగ వస్తువులుగా మార్చిన అసమర్థ పాలకుడిగా జగన్ శాశ్వతంగా రాష్ట్ర రాజకీయ చరిత్రలో నిలిచిపోతాడు. రివర్స్ పాలన.. ప్రశ్నిస్తే దండనలు.. బటన్ నొక్కుడు, సంక్షేమం ముసుగులో రాష్ట్రంపై అప్పులభారం.. దోపిడీలు, దౌర్జన్యాలే జగన్ ఐదేళ్లపాటు ప్రజలకు అందించిన పాలనా ఫలాలు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. తెచ్చిన పెట్టుబడులు, సంస్థలు.. పరిపాలనా మార్పులు.. అమరావతి, పోలవరం నిర్మాణ పురోగతిని స్వాగతిస్తే ప్రజల్లో చులకన అవుతాన్నదే జగన్ భయం. తండ్రి, బాబాయ్ లపై జగన్ కు ఉన్న ప్రేమ, కుటుంబ మర్యాద, విలువలపై ఆయనకున్న గౌరవం.. ప్రజల కంటే ఆయన తల్లీచెల్లికే బాగా తెలుసు." అని ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

వివాదాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గం

- గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించిన మొబైల్ లోక్ అదాలత్ బృందం

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు మొబైల్ లోక్ అదాలత్ వాహనం వేసవి శిబిరాల నిర్వహణలో భాగంగా మండలానికి చేరుకుంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత రైతులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ నిపుణులు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆస్తి తగాదాలు, సాధారణ నేరాలకు సంబంధించిన కేసులను కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా సత్వరంగా పరిష్కరించుకోవచ్చని వివరించారు.తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. పోక్సో చట్టం, అటవీ శాఖకు సంబంధించిన కేసులు, అనిమల్ క్రూయల్టీ యాక్ట్ వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని, అటవీ సంపదను ధ్వంసం చేయడం, అడవి జంతువులకు హాని కలిగించడం చట్టరీత్యా నేరమని చెప్పారు. జంతువుల పట్ల క్రూరత్వం ప్రదర్శించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని ప్రజలకు తెలియజేశారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు మోటార్ వాహనాలు ఇవ్వడం ప్రమాదకరమేకాక చట్టపరంగా కూడా నేరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే నేరాలు తగ్గుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు మెరుగుపడతాయని న్యాయవాదులు తెలిపారు.గ్రామస్థులు తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, ఎలాంటి వివాదాలైనా చర్చల ద్వారా ముగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సిర్పూర్ మహేష్, కానిస్టేబుల్ లక్ష్మణ్, రైతులు, వివిధ గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలి..!

- రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి.

విజేత, మామడ : జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు. జనగణన డైరెక్టర్, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహణ గురించి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది అని తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ వివరాలను సమీక్షించారు. ఎటువంటి తప్పులకు తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. నిర్దేశించిన ప్రశ్నలు ప్రజలకు అర్థమయ్యేలా అడగాలని అన్నారు. ఉన్నతాధికారులు ఇండ్ల గణన ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న ఇండ్ల గణనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. నిర్ణీత సమయానికి, పారదర్శకంగా ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తామని వివరించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ వీసీ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు - కర్నె రవీందర్

విజేత, హనుమకొండ , మే 21 : గురువారం శంభునిపేట మరియు రంగశాయిపేట ప్రాంతాలలో ఈ వారం రోజులుగా కొనసాగుతున్న తీవ్ర ఎండల నేపథ్యంలో పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు, రంగశాయిపేట కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ సూచించారు.రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా పారిశుద్ధ కార్మికులు ఉదయం 12 గంటల లోపు విధులు పూర్తి చేసుకుని ఇళ్లకు వెళ్లాలని కార్మికులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఎండల ప్రభావం నుండి కార్మికులను రక్షించేందుకు 23 కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు పారిశుద్ధ కార్మికులకు మజ్జిగ, ORS మరియు నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎండకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు తెలిపారు.